జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?

మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 5 సంచిక 277 | హైదరాబాద్, జులై 28 గురువారం 2022 | 8 పేజీలు | వెల : 5.00

## జలశయాల వద్దకు ఎవరూ రావద్దు

### జలాశయాలను పరిశీలించిన జలమండలి ఎండీ దానకిశోర్



హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి: ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో జంట జలాశయాలకు భారీగా వరద నీరు చేరుతోంది. దీంతో గండిపేట, హిమాయత్ సాగర్ జలాశయాలు నిండుకుండల్లా మారాయి. ఇన్‌ఫ్లో భారీగా ఉండటంతో గండిపేట 13 గేట్లు, హిమాయత్ సాగర్ 8 గేట్లు ఎత్తి నీటిని మూసీ నదిలోకి వదులుతున్నారు. ప్రస్తుతం గండిపేట ఇన్‌ఫ్లో 7500 క్యూసెక్కులు ఉండగా ఔట్‌ఫ్లో 8281 క్యూసెక్కులుగా ఉంది. హిమాయత్ సాగర్ ఇన్‌ఫ్లో 7000 క్యూసెక్కులు ఉంటే ఔట్‌ఫ్లో 7,708 క్యూసెక్కులుగా ఉంది. ఈ జంట జలాశయాలను బుధవారం ఉదయం జలమండలి ఎండీ దానకిశోర్ సందర్శించారు. వరద ప్రవహాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. అనంతరం అధికారులతో సమీక్ష జరిపారు. రెండు జలాశయాల వద్ద భద్రత మరింత పెంచాలని సూచించారు. సామాన్య ప్రజలు, సందర్శకులు **(మిగతా 6లో..)**


## బిఎస్ఎన్ఎల్‌కు రూ.1.64లక్షల కోట్ల ప్యాకేజీ

### రూ.26 ,316 కోట్లతో గ్రామాలకు 4జీ సేవలు



న్యూఢిల్లీ, ప్రజాపాలన ప్రతినిధి: నష్టాల్లో ఉన్న ప్రభుత్వ టెలికాం సంస్థ బిఎస్ఎన్ఎల్ కు కేంద్ర ప్రభుత్వం లక్షా 64 వేల కోట్ల రూపాయలతో ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించింది. ప్యాకేజీని బీఎస్ఎన్ఎల్ కు అందించే ప్రతిపాదనకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈవిషయాన్ని ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. దీంతోపాటు భారత్ బ్రాడ్ బ్యాండ్ నెట్ వర్క్ లిమిటెడ్ బిఎస్ఎన్ఎల్ విలీనానికి మంత్రి మండలి ఓకే చెప్పిందన్నారు. యూనివర్సల్ సర్వీస్ ఆబ్లిగేషన్ ఫండ్ నుంచి రూ.26 ,316 కోట్లతో 4జీ సేవలను మరింత విస్తరిస్తామని చెప్పారు. ఇప్పటివరకు దేశంలో పట్టణాలకే పరిమితమైన 4జీ సేవలను మారుమూల గ్రామాల్లోనూ అందిస్తామని తెలిపారు. బీఎస్ఎన్ఎల్ ను నష్టాల ఊబి నుంచి గట్టెక్కించేందుకు ఈ ప్యాకేజీని వినియోగిస్తామని స్పష్టం చేశారు. బీఎస్ఎన్ఎల్ కట్టాల్సిన రూ.33,000 కోట్ల బకాయిలను ఈక్విటీగా మార్చేస్తామని అశ్వినీ వైష్ణవ్ చెప్పారు. దాదాపు అంతే స్థాయిలో ఉన్న బీఎస్ఎన్ఎల్ బ్యాంకు లోన్లను కూడా తక్కువ వడ్డీ బాండ్ల జారీ ద్వారా తీర్చే ఏర్పాట్లు చేస్తామన్నారు.

## భద్రాచలంలో పర్యటించనున్న చంద్రబాబు



అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రానికి మాజీ సీఎం చంద్రబాబు నాయుడు రానున్నారు. 28వ తేదీ గురువారం ఉదయం 8.గంలకు ఉండవల్లిలోని తన నివాసం నుంచి బాబు బయలుదేరనున్నారు. విజయవాడకు చేరుకుని అక్కడి నుంచి మైలవరం, తిరువూరు మీదుగా 10గం.లకు పెనుబల్లికి చేరుకుంటారు. సత్తుపల్లి నుంచి అశ్వరావుపేట ద్వారా వినాయకపురం చేరుకుంటారని ఖమ్మం పార్లమెంటు అధ్యక్షులు కూరపాటి వెంకటేశ్వర్లు తెలిపారు. అనంతరం వేలేరుపాడు, కుక్కునూరు, మండలాల్లోని గోదావరి వరద బాధిత కుటుంబాలను పరామర్శిస్తారు. బూర్గంపాడు, సారపాక, ప్రాంతాల్లో కూడా బాబు పర్యటించనున్నారు. అనంతరం భద్రాచలంలో రాత్రికి బసచేసి శుక్రవారం ఉదయం 9 గంటలకు శ్రీరాముని దర్శనం చేసుకుంటారు. అనంతరం గోదావరి కరకట్ట ప్రాంతాన్ని పరిశీలించి భద్రాచలంలోని వరద బాధిత కుటుంబాలను పరామర్శించడం జరుగుతుందని తెలిపారు. ఇటీవలే రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసిన సంగతి తెలిసిందే. ప్రధానంగా భద్రాచలంపై **(మిగతా 2లో..)**

## స్మార్ట్ సిటీ నిధులపై అబద్ధాలు...

# నిధులిచ్చినా ఖర్చుపెట్టలేదు..: కిషన్‌రెడ్డి



న్యూఢిల్లీ, ప్రజాపాలన ప్రతినిధి: స్మార్ట్ సిటీ మిషన్ కింద తెలంగాణ రాష్ట్రానికి కేటాయించిన వెయ్యి కోట్ల నిధులలో ఇప్పటివరకు రూ. 392 కోట్లను కేంద్రప్రభుత్వం విడుదల చేసినట్టు కేంద్ర పర్యాటక, సాంస్కృతిక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. వరంగల్, కరీంనగర్ నగరాలకు స్మార్ట్ సిటీ మిషన్ పథకం కింద విడుదల చేయవలసిన 50 శాతం మ్యాచింగ్ గ్రాంట్ నిధులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు పూర్తిగా విడుదల చేయలేదన్నారు. రూ. 392 కోట్ల మ్యాచింగ్ గ్రాంట్ నిధులలో కేవలం రూ. 210 కోట్లను మాత్రమే విడుదల చేసిందని చెప్పారు.స్మార్ట్ సిటీ మిషన్ పథకం ప్రారంభమైన 2015-16 ఆర్థిక సంవత్సరం నుంచి కేంద్రం నిధులను కేటాయిస్తుంటే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తన వాటా మ్యాచింగ్ గ్రాంట్ నిధులను ఆరేళ్ల ఆలస్యం చేసి చివరకు కేంద్రం ఒత్తిడి మేరకు 2021-22 ఆర్థిక సంవత్సరం నుంచి మాత్రమే కేటాయిస్తోందని ఆయన ఆరోపించారు. కేంద్ర నిధులను సమయానికి విడుదల చేసి ఉంటే వరంగల్, కరీంనగర్ నగరాలలో సరైన డ్రైనేజీ సౌకర్యం ఇప్పటికే అందుబాటులోకి వచ్చి ఉండేదని, ఆయా నగరాలలో ఇటీవల సంభవించిన వరదల ప్రభావం కొంచెం తక్కువగా ఉండేదని కిషన్ రెడ్డి అభిప్రాయపడ్డారు.స్మార్ట్ సిటీస్ మిషన్ పథకం ద్వారానే కాకుండా అమృత్ 2.0 పథకం కింద తెలంగాణలోని పట్టణాలలో మెరుగైన సౌకర్యాలను కల్పించటం కోసం రూ. 2,780 కోట్లను కేంద్ర ప్రభుత్వం కేటాయించిందని, అమృత్ పథకం మొదటి దశలో భాగంగా **(మిగతా 2లో..)**

## తెలంగాణలో వరదలు, ఢిల్లీలో కేసీఆర్..

### మోదీ గుజరాత్‌కు ప్రధానా దేశానికా: రేవంత్ ధ్వజం



న్యూఢిల్లీ, ప్రజాపాలన ప్రతినిధి: ఓవైపు తెలంగాణ రాష్ట్రంలో వర్షాలు, వరదలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే కేంద్ర ప్రభుత్వానికి నివేదిక ఇచ్చి సాయం కోరాల్సిన ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర రావు ఢిల్లీలో తన నివాసానికే పరిమితమయ్యారని తెలంగాణ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి విమర్శించారు. బుధవారం ఢిల్లీలోని తెలంగాణ భవన్ మీడియా సెంటర్ వద్ద మాట్లాడిన రేవంత్, కేసీఆర్ ఢిల్లీ పర్యటనపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఢిల్లీ వచ్చిన సీఎం వరద నష్టంపై కేంద్రానికి నివేదించి సాయం కోరాలని, కానీ కనీసం అపాయింట్మెంట్ కూడా కోరలేదని మండిపడ్డారు.గోదావరి నదికి సంభవించిన వరదల కారణంగా రూ. 1,400 కోట్ల మేర ఆస్తినష్టం వాటిల్లిందని రాష్ట్ర ప్రభుత్వమే లేఖ రాసిందని, ఆ మేరకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం కోసం చేసిన ప్రయత్నమేదని నిలదీశారు. తమకున్న సమాచారం ప్రకారం రూ. 3 వేల కోట్లపైనే నష్టం వాటిల్లిందని తెలిపారు. ఇలాంటి వైపరీత్యాలు సంభవించినప్పుడు మంత్రులకు బాధ్యతలు అప్పగిస్తూ ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తూ తగిన చర్యలు తీసుకోవాలని, కానీ కేసీఆర్ అదేదీ చేయలేదని అన్నారు. అఖిలపక్షం ఏర్పాటుచేసి అందరి అభిప్రాయాలు తీసుకోవాలని, వీలుంటే అఖిలపక్షంతో ఢిల్లీకి వచ్చి కేంద్ర సాయం కోరాలని, కానీ అలాంటి ప్రయత్నమేదీ లేదని రేవంత్ రెడ్డి అన్నారు.మరోవైపు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీరుపైనా విరుచుకుపడ్డారు. ఆయన గుజరాత్ రాష్ట్రానికి ప్రధాన మంత్రో లేక దేశానికి ప్రధానో అర్థంకావడం లేదని అన్నారు. గుజరాత్‌లో వరదలు వస్తే మోదీ స్పందించే తీరు, మిగతా రాష్ట్రాల్లో వరదలు వచ్చినప్పుడు స్పందించే తీరుతోనే ఈ అనుమానాలు కలుగుతున్నాయని అన్నారు. తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్టు మోటార్లు మునిగిపోయి, భద్రాచలం పట్టణం మునిగిపోయేంత వరద వచ్చినా కనీసం పలకరింపు లేదని మండిపడ్డారు. వరదల కారణంగా తెలంగాణ రాష్ట్రానికి జరిగిన నష్టంపై కలిసి సాయం కోసం విజ్ఞప్తి చేద్దామని ప్రధాని అపాయింట్మెంట్ కోరితే, ఇంతవరకు ఇవ్వలేదని రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఏం చేస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వరదలపై కేంద్రం నుంచి ఎలాంటి సాయం అందిందో వెల్లడించాలని అన్నారు.

## టీమిండియా ఫ్లాగ్ బేరర్‌గా పీవీ సింధు



బర్మింగ్ హామ్ వేదికగా కామన్వెల్త్ క్రీడలు రేపటి (జులై 28) నుంచి ప్రారంభంకానున్న విషయం తెలిసిందే. ఈ మహా క్రీడా సంగ్రామానికి సంబంధించి ప్రారంభ వేడుకలు (ఓపెనింగ్ సెర్మనీ) కూడా రేపే ప్రారంభంకానున్నాయి. ఈ వేడుకలు భారత కాలమానం ప్రకారం రాత్రి 11.30 గంటలకు మొదలవుతాయి. గాయం కారణంగా భారత పతాకధారి నీరజ్ చోప్రా ఈ ఈవెంట్ నుంచి తప్పుకోవడంతో ఓపెనింగ్ సెర్మనీలో బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు టీమిండియా ఫ్లాగ్ బేరర్‌గా వ్యవహరించనుంది.ఈ విషయాన్ని ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ (ఐఓఏ) బుధవారం (జులై 27) వెల్లడించింది. రెండుసార్లు ఒలింపిక్ మెడల్స్ సాధించిన సింధుకు గతంలో పలు సందర్భాల్లో భారత త్రివర్ణ పతాకాన్ని చేతబూని టీమిండియాను లీడ్ చేసిన అనుభవం ఉంది. ఇదిలా ఉంటే, 72 దేశాల నుంచి 5 వేలకుపైగా అథ్లెట్లు ఈ మెగా ఈవెంట్‌లో పాల్గొంటున్నారు. 12 రోజుల పాటు (జులై 28- ఆగస్ట్ 8) 20 క్రీడా విభాగాల్లో అథ్లెట్లు పోటీ పడనున్నారు. 18వ సారి ఈ ఈవెంట్‌లో పాల్గొంటున్న భారత్.. మొత్తం 16 విభాగాల్లో 214 మంది అథ్లెట్లతో పోటీపడుతుంది.

## కేజీబీవీ ఎస్ఓలకు ఆ బాధ్యతలు వద్దు

హైదరాబాద్: మోడల్ స్కూళ్ళకు అనుబంధంగా ఉన్న బాలికల వసతి గృహాల నిర్వహణా బాధ్యతలను సమీపంలోని కేజీబీవీప్రత్యేక అధికారులకు అప్పగిస్తూ రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ ఉత్తర్వులు ఇవ్వడాన్ని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా ఆ సంఘం బాధ్యులు కే జంగయ్య, చావ రవి ఓ ప్రకటన విడుదల చేశారు. మోడల్ స్కూళ్ళకు అనుబంధంగా ఉన్న బాలికల వసతి గృహాల నిర్వహణ తమ బాధ్యత కాదని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్స్ కోర్టు ద్వారా ఉత్తర్వులు పొందిన నేపథ్యంలో... సమీపంలోని కేజీబీవీ ఎస్ఓ లకు ఆ బాధ్యతలు అప్పగిస్తున్నట్లు ఎస్పీడి ఉత్తర్వుల్లో పేర్కొనడం సరైంది కాదన్నారు.

ఇప్పటికే ఇంటర్మీడియట్ క్లాసులు ప్రారంభం...

ఇప్పటికే పలు కేజీబీవీల్లో ఇంటర్మీడియట్ క్లాసులు ప్రారంభమయ్యాయన్న వారు... విద్యార్థుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగిందన్నారు. కేజీబీవీల్లో వసతుల కొరతతో పాటు పాఠశాల, కళాశాలల పర్యవేక్షణ, వసతి గృహ నిర్వహణ ఎస్ఓలకు భారంగా మారిందన్నారు. ఈ నేపథ్యంలో సమీపంలోని మోడల్ స్కూల్ హాస్టల్ బాధ్యతలను కూడా చూడాలంటే... తమ పాఠశాల, కళాశాలలను గాలికొదిలేయాల్సి **(మిగతా 2లో..)**

## క్యాసినో నిర్వాహకుల ఇళ్లల్లో ఇడి సోదాలు

### నేపాల్, శ్రీలంకలో ఈవెంట్ నిర్వహణ

### తెలుగు రాష్ట్రాల ఏజెంట్లుగా ప్రవీణ్, మాధవ్‌రెడ్డి



హైదరాబాద్ :ఇండో నేపాల్ సరిహద్దుతోపాటు శ్రీలంకలో క్యాసినో నిర్వహిస్తున్న హైదరాబాద్‌కు చెందిన నిందితులు చికోటి ప్రవీణ్, మాధవరెడ్డి ఇళ్లు, కార్యాలయాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) అధికారులు బుధవారం సోదాలు నిర్వహించారు. హైదరాబాద్‌తో పాటు విజయవాడ, గుంటూరు, విశాఖపట్నం తదితర ప్రాంతాల నుంచి ప్రవీణ్, మాధవ్‌రెడ్డి క్యాసినో ఈవెంట్‌కు పలువురిని తీసుకెళ్లారని సమాచారం. క్యాసినో ఆడేందుకు ఒక్కొక్కరి నుంచి రూ.4 నుంచి రూ.5 లక్షల వరకు వసూలు చేసి, ప్రత్యేక విమానాలలో పంపించేవారు. దీనిపై సమాచారం అందుకున్న ఇడి అధికారులు హైదరాబాద్‌లోని ఐఎస్ సదన్‌లో చికోటి ప్రవీణ్, బోయిన్‌పల్లిలో ఉంటున్న మాధవరెడ్డి ఇళ్లపై దాడులు నిర్వహించారు. ప్రవీణ్, మాధవరెడ్డి కొన్ని నెలల కిందట పలువురిని శ్రీలంకకు తీసుకెళ్లి క్యాసినో ఆడించారని సమాచారం. శ్రీలంకలో ప్రతికూల పరిస్థితులు, అక్కడి సంక్షోభం నేపథ్యంలో వారు అక్కడి నుంచి మకాం మార్చి నేపాల్‌తోపాటు ఆ దేశ సరిహద్దు ప్రాంతాలు, యుపి సరిహద్దుల్లో క్యాసినో నిర్వహించారు. క్యాసినో ఆడేవారు వారం రోజులపాటు అక్కడే ఉండేలా ఏర్పాట్లు కూడా చేసేవారు. శ్రీలంకకు చెందిన క్యాసినో సంస్థలతో ప్రవీణ్, మాధవరెడ్డి బృందం ఒప్పందం కుదుర్చుకుని **(మిగతా 2లో..)**

ఫూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
అంబేడ్కర్ రాజనీతి మూవ్ మెంట్ (ARM)
(A Unit of JAC Regn. No. 1047 of 2016)
Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-ka-pool, Hyderabad-500004
https://ambedkarrajaneethi.com Email : ambedkarrajaneethimovement@gmail.com

ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి

బహుజన మిత్రులారా!
జై భీమ్

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85 % బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి. అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా, బహుజన సభ్యులను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటున్నారు. సమస్యలు అర్థం కాని అల్పసంఖ్యాక ఆధిపత్యకులాలు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు,ఫూలే పోరాట పటిమతో బాబా సాహెబ్ డా.అంబేడ్కర్గారు రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్థించుకుంటూ చేయి చేయి కలిపి ముందుకు సాధిద్దాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సఖ్యత్వాలను పెంపొందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.

సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే పరిష్కరించుకోవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.

ప్రధాన ఆశయాలు

సమసమాజ స్థాపనకు ఫూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
ఆశయాల పట్ల అవగహన కల్పించడానికి రండి.. కదలి రండి..

1. బహుజన సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా పేదవాడిని ఇంకా పేదవాడుగా... గుడిసెలను ఇంకా పూడి గుడిసెలుగా... మురికి వాడలను ఇంకా మురికి కుపాలుగా చేస్తూ.. అల్ప సంఖ్యాక ఆధిపత్యకులాలు పరిపాలిస్తున్నారు. అందువల్ల దేశాభివృద్ధి కావాలంటే సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అత్యధిక జనాభా కలిగిన బీసీలను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలనేది ప్రతిపాదన.
2.మహిళలను అబలలుగా ఈ సమాజం చిత్రీకరిస్తుంది. కాబట్టి అబల కాదు సబల అని నిరూపించడానికి అన్ని రంగాల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదిస్తుంది.
3.ఏ కులం సమస్యలు ఆ కులం వారికే తెలుస్తాయి. కానీ 40 లక్షల జనాభా ఉన్న కులాలు ఇంకా అసెంబ్లీ మెట్లు ఎక్కలేదు. కాబట్టి 5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి నాయకులను అసెంబ్లీకి ఎమ్మెల్యేలుగా పంపాలని ప్రతిపాదన.
4. రిజర్వేషన్ల వల్ల రాష్ట్రం నాశనం అవుతుందని కొంతమంది అల్ప సంఖ్యాకులయిన పాలక కులాల వారు బాధపడుతున్నారు. అందువల్ల భారత రత్న బాబా సాహెబ్ డా.బి.ఆర్.అంబేడ్కర్ గారు భారత రాజ్యంగ పీఠికలో ప్రతిపాదించిన సమానత్వ సిద్ధాంతం ప్రకారం రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ మీరెంతో మీకంత ( మీ జనాభా ఎంతో మీకంత రిజర్వేషన్ ) అని ప్రతిపాదిస్తుంది.
5.డా. బీ.ఆర్.అంబేడ్కర్ గారు ప్రతిపాదించిన విధంగా ముస్లీం,క్రిస్టియన్,ఎస్సీ,ఎస్టీ,బుద్దిస్టులకు సేవరేట్ ఎలక్టోరేట్ (ప్రత్యేక నియోజక వర్గాలు) అవసరమని ప్రతిపాదిస్తుంది.
6.సమతా కులం: కులాంతర వివాహం చేసుకున్న వారి యొక్క పిల్లలకు సమతాకులంగా నామకరణం చేస్తే ప్రభుత్వం అంగీకరించాలి. ఆ నవ తరానికి ఆర్థిక, రాజకీయ, ఉద్యోగ, విద్యా రంగాలలో ప్రాముఖ్యత ఇవ్వాలి మరియు వారి తల్లిదండ్రులకు ప్రాముఖ్యతతో కూడిన రక్షణ కల్పించాలి. తద్వారా 150 సంవత్సాలతో అంబేడ్కర్ కోరుకున్న కుల రహిత సమాజాన్ని చూడవచ్చు.

ఈ ప్రతిపాదనలలో ఏ ఒక్క ప్రతిపాదనను అంగీకరించినా...వారు ప్రతి ఒక్కరూ వారి వారి కుటుంబ సభ్యులతో సహా www.ambedkarrajaneethi.com వెబ్సైట్ ద్వారా సభ్యులుగా చేరి ఆశయ సాధనకు మద్దతు తెలిపి, బహుజన ఆత్మగౌరవాన్ని పరిరక్షించుకునేందుకు రండి.. కదలిరండి...

కమిటీల నిర్మాణం

రెండు తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర,జోనల్,పార్లమెంట్,అసెంబ్లీ, మండల స్థాయిలలో కమిటీల నిర్మాణం జరుగుతుంది.
ప్రతి కమిటీలో కనీసం 21 మంది లేదా అంతకంటే ఎక్కువమంది సభ్యులుగా ఉంటారు.
అదేవిధంగా ప్రతి కమిటీలో కనీసం 7 కులాల నుండి లేదా అంతకంటే ఎక్కువ కులాల నుండి ప్రాతినిధ్యం కలిగివుంటుంది.

## నిధులిచ్చినా ఖర్చుపెట్టలేదు..: కిషన్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ రాష్ట్రంలోని 12 పట్టణాలలో రురీ 1,660 కోట్ల వ్యయంతో 66 ప్రాజెక్టులను చేపట్టిందని ఆయన వివరించారు. రాష్ట్ర ప్రభుత్వంలోని కీలకమైన ఆర్థిక, వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, వ్యవసాయం, రెవెన్యూ, వాణిజ్య పన్నులు, మైనింగ్, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ, పరిశ్రమలు, ఐటీ, ఎలక్ట్రానిక్స్, సమాచార మంత్రిత్వ శాఖలన్నీ కూడా కేవలం ఒక కుటుంబానికి సంబంధించిన వ్యక్తుల చేతుల్లోనే ఉన్నాయని కిషన్‌రెడ్డి విమర్శించారు. స్మార్ట్ సిటీలకు విడుదల చేసే నిధులపై టీఆర్ఎస్ పార్టీ ఇటీవల సోషల్ మీడియాలో పెట్టిన ఒక పోస్ట్ ద్వారా కల్వకుంట్ల కుటుంబ సభ్యులు కేంద్ర ప్రభుత్వంపై విష ప్రచారాన్ని ఏ రకంగా సాగిస్తున్నారో అర్థం చేసుకోవచ్చన్నారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన రూ. 392 కోట్లలో దాదాపు 80 శాతం నిధులను గత 2 ఆర్థిక సంవత్సరాలలోనే వినియోగించారని, అందులో 40శాతం నిధులను 2021-22 ఆర్థిక సంవత్సరంలోనే ఖర్చు చేసినట్టు తెలిపారు. స్మార్ట్ సిటీ నిధులను దారి మళ్ళించి, కొంత జాప్యం తర్వాత తిరిగి వరంగల్ స్మార్ట్ సిటీకి బదిలీ చేశారని కిషన్‌రెడ్డి ఆరోపించారు. దేశంలోని అన్ని పట్టణాలలోని ఇళ్ళన్నిటికీ మంచి నీటి కుళాయి సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలన్న సంకల్పంతో అమృత్ 2.0 పథకాన్ని ప్రారంభించినట్టు గుర్తు చేశారు.

## రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న పార్స్ సమావేశాల తేదీలు ఖరారు...



అమరావతి (ప్రజాపాలన ప్రతినిధి ):బహుజన రాజ్యాధికారం లక్ష్యం గా రెండు తెలుగు రాష్ట్రాలలో దూసుకెళ్తున్న పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి( పార్స్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా తమ పర్యటన ల తేదీలను ఖరారు చేసింది.

సమావేశాల తేదిలు. 06.08.22 (శనివారం)ఒంగోలు, 07.08.22.(ఆదివారం) నెల్లూరు,08.08.22.( సోమవారం) నంద్యాల. 09.08.22(మంగళవారం) కర్నూల్. 13.08.22. (రెండవ శనివారం) భీమవరం... 14.08.22( ఆదివారం) ఏలూరు, 15.08.22 ( సోమవారం) అమలాపురం. ...

ఈ రాష్ట్ర వ్యాప్త పర్యటనలో పార్స్ జాతీయ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు ఐఆర్ఎస్(విఆర్ఎస్) , తో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్ శ్రీమతి గూడూరు సీతమహాలక్ష్మి బహుజన్ ఏపీ స్టేట్ కో ఆర్డినేటర్ నమ్మి అప్పారావు యాదవ్ , మరియు రాష్ట్ర కమిటీ ముఖ్య నాయకులు పాల్గొననున్నారని ఒక ప్రకటనలో తెలిపారు.

## భద్రాచలంలో పర్యటించనున్న చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

భారీ ఎఫెక్ట్ పడింది. గోదావరి మహోగ్రరూపం దాల్చింది. గోదావరి లోతట్టు ప్రాంతాలు, భద్రాచల ఆలయ సమీపంలో ఉన్న దుకాణాలు నీట మునిగాయి. భారీ నష్టం సంభవించింది. వేలాది మంది నిరాశ్రులయ్యారు.

## కేజీబీవీ ఎస్ఓలకు ఆ బాధ్యతలు వద్దు

(మొదటి పేజీ తరువాయి)

వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదంతా విద్యార్థుల చదువుపై ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం వల్లే...

అధికారుల ఇలాంటి అనాలోచిత నిర్ణయాలే విద్యాశాఖలో తీవ్రమైన వివాదాలకు కారణమవుతున్నాయన్న వారు... కేజీబీవీల్లోని చాలా మంది సిబ్బంది కాంట్రాక్టు పద్ధతిలో నియామకం అయ్యారని తెలిపారు. కాంట్రాక్టు ఉద్యోగులు కదా అని ఏ బాధ్యత ఇచ్చినా చేస్తారనే ఆలోచనతో అధికారులు ఇలాంటి నిర్ణయాలు తీసుకున్నట్లు అర్థమవుతోందని స్పష్టం చేశారు. ఇప్పటికే ఏ చిన్న పొరపాటు జరిగినా... కనికరం లేకుండా ఎస్ఓలను ఉద్యోగం నుంచి తొలగిస్తున్నారని, ఎస్ఓల జాబ్ చార్ట్ లో గానీ కాంట్రాక్టు అగ్రిమెంట్ లో గానీ లేని అదనపు బాధ్యతలను వారికెలా అప్పగిస్తారని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# పూలే పేరు తొలగించాలన్న ఆర్.కృష్ణయ్య వ్యాఖ్యలు ఆక్షేపణీయం

### తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్...

### కేంద్ర ప్రభుత్వం బీసీ కులగణన ఎందుకు చేపట్టలేదు..

### తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటి సమావేశ తీర్మానాలు..




హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ):మహాత్మా జ్యోతిబా పూలే గురుకులాలకు ఆయన పేరు తొలగించి బీసీ గురుకులాలుగా కొనసాగించాలని చెప్పి వ్యాఖ్యానించిన ఆర్ కృష్ణయ్య వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్. బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో భారీ సంఖ్యలో చేరుకున్న తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం నాయకులు కార్యకర్తలు ఆర్ కృష్ణయ్య చేసిన వ్యాఖ్యలను ఆయన వెనక్కు తీసుకోవాలనీ దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టే జనాభా లెక్కలలో బీసీ కులాలను లెక్కించాలనీ బీసీ కులగణన చేయకపోతే కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమం చేపడతామనీ కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేశారు. బీసీగా పుట్టి బీసీల కొరకు పాటుపడ్డ మహాత్మ జ్యోతిరావు పూలేపై చేసిన వ్యాఖ్యలు బేశరతుగా వెనక్కు తీసుకోవాలని కోరుతూ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో వారు ప్రసంగించారు. బీసీల కొరకు నిరంతరం పోరాడుతూ బీసీల అభివృద్ధికి పాటుపడే ఆర్ కృష్ణయ్య రాజకీయ పదవులు రాగానే మాటలు కోటలు దాటేలా మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..

దేశవ్యాప్తంగా ఓబీసీ రిజర్వేషన్లను వర్గీకరించాలనీరాష్ట్ర వ్యాప్తంగా బీసీ రిజర్వేషన్లను విద్య ఉద్యోగ రంగాలలో సరైన దిశలో అమలయ్యే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాలనీ వివరించారు. చట్టసభల్లో బీసీలకు విద్యా,ఉద్యోగ,రాజకీయ రంగాలలో 50% రిజర్వేషన్లు అమలు చేయాలనీ కేంద్ర ప్రభుత్వాన్ని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్‌హెచ్చరించారు. స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికీ జనాభాలో అత్యధికశాతం ఉన్న బీసీ కులాల జన గణన జరపకపోవడం వలన బీసీ ప్రజలు మన దేశం స్వతంత్ర ఫలాలు అనుభవించడం లేదనీ ఆవేదన వ్యక్తపరిచారు. దేశంలో బీసీలకు ఒక న్యాయం ఇతర వర్గాలకు ఒక న్యాయం జరుగుతోందన్నారు. ప్రస్తుతం 75 సంవత్సరాలుగా పాలన సాగిస్తున్న పాలకులు బీసీల కులగణన చేయకుండా కుట్రలు చేస్తున్నరానీ బ్రిటిష్ ఇండియా పాలనలో ఆరుసార్లు 1881 నుండి 1931 వరకు దేశంలో ఉన్న 6500 పైగా కులాలకు కుల ఆధారిత జనగణన ద్వారా లెక్కలు చేశారన్న విషయాన్ని గుర్తు చేశారు. కానీ భారతదేశంలో స్వదేశీ పరిపాలన అమలులోకి వచ్చిన తర్వాతే బీసీల కులగణన చేయకుండా కుట్రలు చేస్తున్నారనీ కేంద్ర ప్రభుత్వం ఆరోజు ఇచ్చిన హామీలను విస్మరించిందని గద్దిని ఎక్కేటప్పుడు చెప్పిన హామీలన్నీ ఏమయ్యాయని ప్రశ్నించారు. దేశంలో చెట్లకు, పుట్టలకు, జంతువులకు కూడా లెక్కలు ఉన్నాయి కానీ,బీసీ ప్రజలకు మాత్రం ఈ దేశంలో లెక్కలు లేకుండా పాలకులు కుట్రలు చేస్తున్నారనీ ఆందోళన వ్యక్తపరిచారు. 2011లో యుపిఏ ప్రభుత్వ హయాంలో సోషియో ఎకనామిక్ కాస్ట్ బేస్డ్ (సెన్సెన్) సింగ్ 2021లో జరుగబోయే జనాభా లెక్కలు చేసినా, వాటిని ఎందుకు బయట పెట్టలేదనీ 2018లో సాక్షాత్తూ అప్పటి కేంద్ర హోంమంత్రి రాజనాథ్ జనగణనలో బీసీ కులాల లెక్కలు చేస్తామని ప్రకటించారనీ తెలిపారు. అందువల్లనే బీజేపీ పార్టీకి 2019 ఎన్నికలలో 300 పై చిలుకు ఎంపీ స్థానాలను బీసీప్రజలు కట్టబెట్టారన్న విషయాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోడీ బీసీలలో ఎంబీసీ కులానికి చెందిన వ్యక్తి కావడం వలన ఆయన దేశానికి ప్రధానమంత్రి అయితే బీసీల కష్టాలు తీరుతాయనీ భారతదేశంలో ఉన్న 80 కోట్ల మంది బీసీ ప్రజలు భావించారనీ కానీ వాళ్ల ఆశలు అడియాశలు అయ్యాయని దేశంలో బీసీల పరిస్థితి పెనం పైనుంచి పొయ్యిలో పెట్టినట్టు అయిందని విమర్శించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్, వర్కింగ్ ప్రసిడెంట్స్ బొల్లం లింగమూర్తి,ముద్దగౌని సతీష్ కుమార్ గౌడ్, వసంత సత్యనారాయణ పిళ్లై యాదవ్, రాష్ట్ర అధికార ప్రతినిధి మస్తి ప్రశాంత్ యాదవ్, సంయుక్త కార్యదర్శి తప్పటం సత్యం, రాష్ట్ర ప్రచార కార్యదర్శులు బండారి దేవేందర్, షేక్ అన్వర్ దూదేకుల, విద్యార్థి సంక్షేమ సంఘం అధ్యక్షులు దేవరకొండ నరేష్ చారి, రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు మట్ట రాజు యాదవ్, యువజన సంఘం. రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ దుబ్బాక రమేష్, రాష్ట్ర కార్యదర్శి ఉట్నూరు సత్యగౌడ్, గిరగాని భిక్షపతి, బీసీ మహిళా సంక్షేమ సంఘం. అధ్యక్షురాలు భీమగాని సౌజన్య, బీసీ మహిళా డెవలప్మెంట్ ఫోరం అధ్యక్షురాలు సింవేణి స్వప్న, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు అబ్బగోని అశోక్ గౌడ్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు నాయిని భరత్, ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు కలాల్ నర్సింహులు, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు సుంకరి పోతురాజు, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు పాండురంగ యాదవ్, మంచిర్యాల జిల్లా సంఘం అధ్యక్షులు నాగుల మహేష్ గంగపుత్ర, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సంఘం అధ్యక్షులు కుమార్ గౌడ్ తదితర బీపీ నాయకులు పాల్గొన్నారు. రౌండ్ టేబుల్ సమావేశం అనంతరం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ నుండి రోడ్డు వైపు నినాదాలు చేస్తూ వెళున్న వారిని పంజాగుట్ట పోలీసులు అడ్డుకొని నిరసనలు చేయవద్దని, ఆర్ కృష్ణయ్య ఇల్లును ముట్టడిస్తామంటే అరెస్టు చేస్తామని హెచ్చరించడంతో శాంతియుతంగా ఎవరినివాసాలకు వారు వెళ్లిపోయారు.

## ఇంటింటా ఇన్నోవేటర్ ద్వారా ఆవిష్కరణలకు గుర్తింపు: జిల్లా సైన్స్ అధికారి మధుబాబు



మంచిర్యాల బ్యూరో, జులై 27, ప్రజాపాలన :ప్రజా ఉపయోగకర ఆవిష్కరణలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వం చేపట్టిన ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమం ద్వారా ఆవిష్కర్తలు రూపొందించిన ఆవిష్కరణలకు గుర్తింపు లభిస్తుందని జిల్లా సైన్స్ అధికారి మధుబాబు తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ గారి ఆదేశానుసారం జిల్లాలోని సింగరేణి, వివేకానంద పాలిటెక్నిక్ కళాశాలల్లో అధ్యాపకులకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సైన్స్ అధికారి మాట్లాడుతూ మారుమూల ప్రాంతాలలోని ఆవిష్కర్తలను గుర్తించడానికి, వారు రూపొందించిన ఆవిష్కరణలకు గుర్తింపు ఇవ్వడానికి ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమం గత నాలుగు సంవత్సరాలుగా నిర్వహిచడం జరుగుతుందని తెలిపారు. సమాజంలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు ఉపయోగపడే ఆవిష్కరణలను రూపొందించేందుకు ఆవిష్కర్తలు వినూత్న ఆలోచనలతో కృషి చేయాలని తెలిపారు. ఆగస్టు 5వ తేదీ లోగా రూపొందించిన ఆవిష్కరణలను 9100678543 నంబర్కు వాట్సాప్ చేసి నమోదు చేసుకోవాలని తెలిపారు. ఎంపికైన ఆవిష్కరణలను ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ప్రదర్శించడంతో పాటు సంబంధిత ఆవిష్కర్తలకు సర్టిఫికెట్ ప్రధానోత్సవం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ రావు, అధ్యాపకులు ఆనంద్, సాంబమూర్తి, రవికుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మౌళిక భాషా గణిత సామర్థ్యాల సాధన కొరకు 'తొలిమెట్టు'

**జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి**



మంచిర్యాల బ్యూరో, జూలై 27, ప్రజాపాలన :జిల్లాలో మౌళిక భాషా గణిత సామర్థ్యాల సాధన కొరకు 2022-23 విద్యా సంవత్సరం నుండి "తొలిమెట్టు" కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా సైన్స్ సెంటర్లో ఏర్పాటు చేసిన మండల స్థాయి విషయ నిపుణుల శిక్షణ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లుతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కరోనా కారణంగా అభ్యాసన ఫలితాలలో వెనుకబడిన విద్యార్థినీ, విద్యార్థుల సామర్థ్యాలు పెంపొందించడం కొరకు ప్రభుత్వం "తొలిమెట్టు" కార్యక్రమాన్ని చేపట్టిందని, 1 నుండి 5 తరగతుల విద్యార్థులందరికీ ప్రణాళికబద్ధంగా బోధనాభ్యాసన కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు., విద్యా సంవత్సరంలోని 220 పనిదినాలలో బోధనాభ్యాస ప్రక్రియ నిర్వహణ కొరకు 140 రోజుల ప్రణాళిక రూపొందించడం జరిగిందని, వరుసగా వచ్చే 6 పనిదినాలలో 5 రోజులు బోధనాభ్యాసన కొరకు, 1 రోజు మూల్యాంకనం కొరకు కేటాయించడం జరిగిందని , ఆగస్టు 15వ తేదీ నుండి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని తెలుగు / ఆంగ్ల / ఉర్దూ మాధ్యమాలలోని 8 మంది సెకండరీ గ్రేడ్ టీచర్లకు రీసోర్స్ పర్సన్లుగా రాష్ట్ర స్థాయిలో ఈ నెల 19 నుండి 21వ తేదీ వరకు 3 రోజుల పాటు శిక్షణ ఇవ్వడం జరిగిందని, జిల్లా స్థాయిలో ప్రతి మండలం నుండి 4 మంది మండల స్థాయి రీసోర్స్ పర్సన్లకు ఈ నెల 26, 27, 28 తేదీలలో శిక్షణ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ నెల 29వ తేదీన జిల్లాలోని మండల విద్యాధికాఉలకు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు తొలిమెట్టు కార్యక్రమంపై ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, అనంతరం 510 ప్రాథమిక పాఠశాలలు, 96 ప్రాథమికోన్నత పాఠశాలల్లోని 1 వేయి 120 మంది సెకండరీ గ్రేడ్ టీచర్లకు ఈ నెల 30వ తేదీ నుండి ఆగస్టు 2వ తేదీ వరకు మొదటి విడత, ఆగస్టు 3 నుండి 6వ తేదీ వరకు రెండవ విడతలలో మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాసినో నిర్వాహకుల ఇళ్లల్లో ఇడి సోదాలు

(మొదటి పేజీ తరువాయి)

ఈ వ్యవహారం నడిపినట్టు తెలుస్తోంది. డబ్బంతా హవాలా మార్గంలో శ్రీలంకకు తరలించినట్టు ఇడి అధికారులు తేల్చారు. ప్రవీణ్, మాధవరెడ్డిని అరెస్టు చేసి విచారిస్తే మరిన్ని విషయాలు తెలిపే అవకాశం ఉంది. ఆ దిశగా ప్రయత్నాలు కొనసాగుతున్నట్టు సమాచారం. బోయిన్‌పల్లికి చెందని మాధవరెడ్డి వివాహాలు, శుభకార్యాలకు ఈవెంట్ మేనేజర్‌గా, డెకరేటర్‌గా వ్యవహరించేవాడు. చికోటి ప్రవీణ్ కుమార్‌తో పరిచయం ఏర్పడిన తర్వాత క్యాసినో ఏజెంట్‌గా మారినట్టు సమాచారం. చికోటి ప్రవీణ్ పేకాటలో నిపుణుడని, గతంలో అనేక సందర్భాల్లో పేకాడుతూ పట్టుబడినట్టు తెలుస్తోంది. ఇతను బహార్ జూదంలోనూ నేర్పరి, ఆ అనుభంతోనే క్యాసినో నిర్వహిస్తున్నట్టు సమాచారం.

నిందితులపై ఆరోపణలు ఎన్నో !

జూన్ 10, 11, 12, 13 తేదీల్లో నేపాల్‌లోని హొటల్ మేచీ క్రౌన్‌లో క్యాసినో ఈవెంట్‌కు తెలుగు రాష్ట్రాల నుంచి పలువురిని తరలించారు. వారికి క్యాసినో ఈవెంట్‌లో విదేశీ అమ్మాయిలనూ ఏర్పాటు చేసినట్టు నిందితులపై ఆరోపణలు, అభియోగాలు ఉన్నాయి. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ప్రత్యేక విమానాల ద్వారా నేపాల్‌కు పేకాట రాయుళ్లను కూడా తరలించేవారు. ఇండో నేపాల్ సరిహద్దు సిలిగురిలో, ఇండోనేషియా పుకెట్‌లో క్యాసినోలు నిర్వహించినట్టు సమాచారం. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం నుంచి హైదరాబాద్‌లో మొత్తం ఎనిమిది చోట్ల ఇడి సోదాలు నిర్వహించింది.

# తెలంగాణలో రాబోయే బిజెపి ప్రభుత్వం: రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్



ఇబ్రహీంపట్నం జూలై తేదీ 27 ప్రజాపాలన ప్రతినిధి :బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశం కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి అధ్యక్షత న బొంగుళూరు గేట్ పి ఎస్ జి కన్వెన్షన్ హాల్లో జరిగింది. సమావేశం బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ అధ్యక్షులు రాజ్ కుమార్ చాహార్ జ్యోతి ప్రజ్వలన తో ప్రారంభించి కిసాన్ మోర్చా శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం కేంద్రంలో రైతు సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే కేసీఆర్ తెలంగాణ లో వాటి అమలును అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ప్రధాన మంత్రి పసల్ బీమా పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయకుండా రైతులకు కేసీఆర్ ద్రోహం చేస్తున్నాడని ఆయన ఆరోపించారు. కిసాన్ మోర్చా తెలంగాణ లో గ్రామ గ్రామానికి నరేంద్ర మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రచారం చేయడం తో పాటు .కేసీఆర్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపు ఇచ్చారు. అనంతరం కార్యవర్గ సమావేశం ముగింపు కార్యక్రమంలో ముక్య అతిథిగా బీజేపీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు బండి సంజయ్ పాల్గొని కిసాన్ మోర్చా చేపట్టిన కార్యక్రమాలు సమీక్ష అనంతరం ఆయన మాట్లాడుతూకేసీఆర్ మోసానికి కి బలి అయిన వారిలో రైతులు ముందు వరుసలో ఉ న్నారన్నారు. 2018 లక్ష రూపాయల రుణ మాఫీ హామీ కేసీఆర్ ఎందుకు అమలు చేయలేదో చెప్పాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్ష కోట్ల ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసి క్లౌడ్ బరస్ట్ పేరుతో కేసీఆర్ నాటకాలు అడుతున్నడని .కిసాన్ మోర్చా రైతుల పక్షాన చేస్తున్న కృషిని మన పూర్వకంగా అభినందిస్తున్నాన న్నారు. కేంద్ర ప్రభుత్వం డి ఏ పి యూరియా పై ఎకరాకు సుమారుగా 35000 // రూపాయల సబ్సిడీ ఇచ్చి రైతుకు వెన్ను దన్నుగా నిలిస్తే కేసీఆర్ ఇన్పుట్ సబ్సీడీ ఇవ్వకుండా రైతును దగా చేసాడన్నారు .కేసీఆర్ నాటకాలు ఇక ఎంతో కాలం సాగవన్నారు . కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ లక్ష రూపాయల రుణ మాఫీ అమలుకు ప్రధాన మంత్రి పసల్ బీమా యోజన పథకాన్ని తెలంగాణ లో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కిసాన్ మోర్చా చేపట్టిన రైతు సంతక సేకరణ ఉద్యమం ఆగస్టు 7 వరకు తెలంగాణ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి , కిసాన్ మోర్చ జాతీయ ఉపాధ్యక్షులు సురేష్ రెడ్డి , కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి , బసవ పాపయ్య గౌడ్ , కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి మరిపెల్లి అంజయ్య యాదవ్ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు భూనేటి కిరణ్ కుమార్ గౌడ్ తిరుపతి రెడ్డి సింగిడి కృష్ణారెడ్డి భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహా రెడ్డి కిసాన్ మోర్చా రాష్ట్ర పదాదికారులు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కిసాన్ మోర్చా రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు జక్క రవీందర్ రెడ్డి. రంగారెడ్డి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఉడుతల అశోక్ గౌడ్. కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన అమరజీవి మస్కు నరసింహ






ఇబ్రహీంపట్నం జూలై తేదీ 27 ప్రజాపాలన ప్రతినిధి :బుధవారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఇబ్రహీంట్నంలోనీ పాషా, నరహరి స్మారక కేంద్రంలో 2వ వర్ధంతి సభను నిర్వహించడం జరిగింది. ఈ సంధ్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి కాడిగాళ్ళ భాస్కర్ మాట్లాడుతూ సిపిఎం పార్టీగా రంగారెడ్డి జిల్లాలో నిరంతరం పేద హక్కుల కోసం భూమి, భూక్తి, ఇండ్ల స్థలాలు, ఇండ్లు, ఉపాధి, ఉ ద్యోగాలు, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు, స్థానిక పరిశ్రమల్లో పనులు కల్పించాలని నిరంతరం శ్రమిస్తూ పోరాటాలు నిర్వహించడంలో కీలక పాత్రవహించారని గుర్తు చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలుపొంది చట్టసభలలో ప్రజలలో సెరగని ముద్ర వేసుకొని తుది శ్వాస ఉన్నంతవరకు రైతు, కూలీలు, కార్మికుల హక్కులకై నిలబడిన వ్యక్తి అన్నారు. కామ్రేడ్ మస్కు నరసింహ నిరుపేద కుటుంబంలో జన్మించి చిరునవ్వులతో పలకరిస్తూ విద్యార్థి, యువజన నాయకుడిగా పని చేసి 2004 సంవత్సరంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలుపొంది ఈ ప్రాంతంలోని ప్రజలు ఫ్లోరైడ్ వాటర్ సమస్య పరిష్కరించాలని ఇబ్రహీంపట్నం నుండి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ వరకు వేలాది మందితో పాదయాత్ర చేసి కృష్ణ వాటర్ తెచ్చి ఫ్లోరైడ్ మహమ్మారిని దూరం చేశాడు. ఇరుకురోడ్లతో ఇబ్బందులు పడుతూ ప్రమాదాలకు గురై నాగార్జున సాగర్ రహదారిపై రోజు ప్రాణాలు కోల్పోతుంటే నియోజకవర్గ ప్రజల ప్రాణాలు కాపాడాలని ఫోర్ లైన్ రోడ్డు కోసం గున్ గల్ నుంచి పాదయాత్ర చేసి ఫోర్ లైన్ రోడ్డు వేయించి ప్రజల ప్రాణాలను కాపాడారు. ఇబ్రహీంపట్నంలోని పేద పిల్లలు ఇంటర్మీడియట్ తర్వాత దూరం కావద్దని పై చదువులు చదువుకోవాలని ఇబ్రహీంపట్నంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల సాధించారు. భూ పోరాటాలు చేసి సాధించుకున్న భూములకు పట్టాలు ఇప్పించి వేలాది మందికి భూమిపై హక్కులు కల్పించాడు. 2006 సంవత్సరంలో ఎమ్మెల్యేగా ఉ న్నప్పుడు ఇండ్ల స్థలాల కోసం ఇంజాపూర్ కట్టకింద ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న పేద ప్రజలకు అండగా నిలబడితే ఎమ్మెల్యే అని చూడకుండా పోలీసులు తాళ్లతో కట్టి జీపుల్లో పడేసి కొట్టిన పేదల పక్షాన నిలబడి శాసనసభలో పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని పట్టుబడి, 2007 సంవత్సరంలో రామోజీ ఫిలిం సిటీ లో నాగన్ పల్లి, పోల్కంపల్లి, రాయపోల్, ముకు నూర్ ఇంటి పట్టాలు ఇచ్చారు. బోంగ్లూర్ ఇందిరమ్మ కాలనీలో విలేకర్లకు ఇంటి స్థలాలు ఇచ్చారు. దండుమైలారం, మంగళ్ పల్లి, పోచారం, మంచాల, చౌదర్ పల్లి, చింతల్ల, మేడిపల్లి, తమలోని గూడ, కుర్మిద, మంతన్ గౌరెల్లి గ్రామాలలో వేలాది మందికి ఇంటి పట్టాలు ఇప్పిస్తే ఈ టీఆర్ఎస్ ప్రభుత్వం పేదల ఇంటి పట్టాలను ఇస్తే ఇల్లు కట్టిస్తామని పట్టాలు తీసుకొని నేటికి ఇల్లు కట్టించకపోగా జిల్లాలో ఇళ్ల స్థలాలు ఇవ్వకూడదని 429 జీవోను తీసుకొచ్చారు. పేదలు పోరాడి సాధించుకున్న భూములను మళ్లీ తీసుకొని ప్రభుత్వమే రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుంది పోరాడి సాధించుకున్న పేదలకు ఇల్లు కట్టించాలని, 429 జీవోను రద్దు చేసి ఇళ్ల స్థలాలు లేని ప్రజలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మధు సుదన్ రెడ్డి, పగడాల యాదయ్య, సామేల్, జగదీష్, జంగయ్య, నర్సింహా, శాంసుందర్, జగన్, శ్రీనివాస్ రెడ్డి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు...

## సోనియా గాంధీ పై ఈ.డి. వేధింపులు ఆపాలి



మంచిర్యాల టౌన్, జూలై 27, ప్రజాపాలన: సోనియా గాంధీ పై అకారణంగా విచారణ పేరుతో ఈ.డి. వేధింపులకు పాల్పడడాన్ని నిరసిస్తూ మంచిర్యాలలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. జాతీయ కాంగ్రెస్ కమిటీ పిలుపుమేరకు మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ సూచనల మేరకు మంచిర్యాలలోని గాంధీ పార్క్ లో గాంధీ ,నెహ్రూ ల విగ్రహం ముందు కాంగ్రెస్ పార్టీ నేతలు , కార్యకర్తలు సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నరేష్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం సోనియా, రాహుల్ గాంధీ లపై కక్ష కట్టిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశంలో ఎదుగుతున్న క్రమంలో అణచివేయాలనే ఉద్దేశంతో పనికిరాని ఆరోపణలు చేస్తూ ఈ.డి. ని అడ్డం పెట్టుకొని విచారణ పేరుతో వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు,వెంటనే ఈ డి. వేదింపులు ఆపాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అన్నింట విఫలమైందని అందుకే కాంగ్రెస్ పై అసత్య ఆరోపణలు చేస్తుందని ఆయన విమర్శించారు. జీఎస్టీ ,ధరల పెరుగుదల,నిరుద్యోగం ,వ్యవసాయ రంగం ఇలా అన్ని రంగాల్లో ఎన్.డి.ఏ ప్రభుత్వం విఫలమైందని ధ్వజమెత్తారు. వచ్చే ఎన్నికల్లో నరేంద్ర మోడీ ప్రభుత్వం కుప్ప కూలి పోవడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల,చెన్నూర్,కాంగ్రెస్ పార్టీ,మున్సిపల్ కౌన్సిలర్లు,ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆగస్టు 3న చలో హైదరాబాద్

**సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు లోకేష్**
**సిఐటియు ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల**




ఆసిఫాబాద్ జిల్లా జూలై27(ప్రజాపాలన, ప్రతినిధి) : ఆగస్టు 3న చలో హైదరాబాద్ ను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అల్లూరి లోకేష్, రాజేందర్ లు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో బుధవారం సభకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా అల్లూరి లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కనీస వేతనాల చట్ట పరిధిలో 73 షెడ్యూల్డ్ ఎంప్లాయి మెంట్లు ఉన్నాయని, వీటిలో సుమారు కోటి మంది కార్మికులు పనిచేస్తున్నారని అన్నారు. ఈ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని, హమాలి, భవన నిర్మాణ ట్రాన్స్పోర్ట్స్, ఇతర రంగాల కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాటాలు చేయాలని, వచ్చే నెల ఆగస్టు 3న చలో హైదరాబాద్ లో జరిగే కార్యక్రమానికి జిల్లాలో ని కార్మికులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇస్తారి, మోతే తిరుపతి, రాకేష్, రేగుంట రాకేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ చౌక్ వద్ద ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి, రిలే నిరాహార దీక్ష

**మాదిగ ఉపకులాలకు న్యాయం చేయాలి**



ఆసిఫాబాద్ జిల్లా జూలై27(ప్రజాపాలన, ప్రతినిధి) : జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద మంద కృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపు మేరకు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, నాయకులు బుధవారం మొదటిరోజు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఉ మ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ రేగుంట కేశవ్ రావ్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చి 8 సంవత్సరాలు గడుస్తున్నా వర్గీకరణ పై నిర్లక్ష్యం వహించడం మాదిగ జాతిని మోసం చేయడమే అవుతుందన్నారు. ఈనెల 3వ తేదీన హైదరాబాదులో జరిగిన బీజేపీ జాతీయ సదస్సులో ఎస్సీల వర్గీకరణపై శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ఎమ్మార్పీఎస్, కార్యకర్తలపై ఆర్ఎస్ఎస్, బిజెపి, గుండాలు దాడి చేసి గాయపరచి నందుకు వెంటనే క్షమాపణ చెప్పాలన్నారు. అలాగే ప్రస్తుత వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీల వర్గీకరణ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించి, మాదిగలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మందకృష్ణ పిలుపుమేరకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో రిలే దీక్షలు కొనసాగించాలని, ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేయాలని, నిరసన కార్యక్రమాలు చేయాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో బేడ బుడగ జంగాల రాష్ట్ర కార్యదర్శి అంజన్న, ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జ్ మురళి కృష్ణ, ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ రేగుంట మహేష్, ఎంఎస్పి జిల్లా కో కన్వీనర్ ఇప్ప నాగరాజు, ప్రభాకర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలు: ఎంపీపీ అరిగేల మల్లికార్జున్



ఆసిఫాబాద్ జిల్లా జూలై27(ప్రజాపాలన, ప్రతినిధి) : నేటి యువతకు ఏపీజే అబ్దుల్ కలాం ఆదర్శప్రాయుడని ఎంపీపీ అరిగెల మల్లికార్జున్ అన్నారు. బుధవారం భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలను స్థానిక మండల కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ భారతదేశానికి సాంకేతికంగా రాజకీయంగా ఆయన చేసిన సేవలకు గాను భారత ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా భారతరత్న అవార్డు తో ఆయనను సత్కరించిందని గుర్తు చేశారు. అటువంటి గొప్ప నేత నేడు మనమధ్య లేకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శశికళ, ఎంపీడీవో ప్రసాద్, కో ఆప్షన్ సభ్యుడు అలీ బిన్ అమ్మద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంధం శ్రీనివాస్, పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక రాష్ట్రం నుండి గొర్రెల సహకార సంస్థ ఎండి బృందం



ఇబ్రహీంపట్నం జూలై తేదీ 27 ప్రజాపాలన ప్రతినిధి :గత సంవత్సర కాలం నుండి తెలంగాణ ప్రభుత్వం పంపిణీ చేసిన గొర్రెల యూనిట్లకు సంబంధించిన అన్ని విషయాలను సమగ్రంగా అధ్యయనం చేయుట కొరకు కర్ణాటక రాష్ట్రం గొర్రెల సహకార సంస్థ ఎండి మరియు వారి బృందం సభ్యులు వివిధ జిల్లాలను పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా ఈరోజు దండుమైలారం గ్రామంలో పర్యటించి గత సంవత్సరం జూలై అది యూనిట్లు పొందిన లబ్ధిదారులు యొక్క తీసుకొని సలహా సూచనలు గొర్ల కాపరులను అడిగి తెలుసుకున్నారు గొర్ల యూనిట్లను శీలించారు వారి ఆధ్వర్యంలో ఈ పథకాలను అమలు చేయుట కొరకు నిర్ణయించారు. క్రమంలో గ్రామ సర్పంచ్ రమణ మౌని మల్లేశ్వరి జంగయ్య పి టి సి పశు సంవర్ధన శాఖ సిబ్బంది డాక్టర్ కిష్టయ్య, డాక్టర్ సురేందర్, పురుషోత్తం, సీతయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్రపంచాయితీ రాజ్ కమీషనర్ హన్మంతరావు ఆకస్మిక తనిఖీలు




యాదాద్రి భువనగిరి జిల్లా 27 జులై ప్రజాపాలన: హన్మంతరావు ఆకస్మిక తనిఖీలు.తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్ కమిషనర్ యం.హనుమంత్ రావు యాదాద్రి జిల్లా లోని పలు మండలాల్లో బుధవారం నాడు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా బీబీనగర్ మరియు యాదగిరిగుట్ట మండలాలను తనిఖీ చేశారు.బీబీ నగర్ మండలంలోని మహదేవ్ పూర్ గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులు, సీజనల్ వ్యాధుల పై తీసుకుంటున్న చర్యలు, హరితహరం మొక్కల పంపిణీ, పల్లె ప్రగతి పనులు, ఉపాధి హామీ పనుల 7 రిజిస్టర్ లను పరిశీలించి సక్రమంగా నిర్వహించడం లేదని అసంతృప్తి వ్యక్తం చేస్తూ సంబంధిత పంచాయితీ సెక్రటరికి షో కాజ్ నోటీస్ జారీ చేయవలసిందిగా జిల్లా పంచాయతీ అధికారికి పంచాయితీ రాజ్ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. తదుపరి యాదగిరి గుట్ట మండలం వంగపల్లి గ్రామంలోని నర్సరిని , ఉపాధి హామీ పథకం పనులను, సీజనల్ వ్యాధుల పై తీసుకుంటున్న చర్యలు, 7 రిజిష్టర్ లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసి గ్రామంలో హరితాహారం మొక్కల పంపిణీ పై ఇంటింటికీ తిరిగి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా పరిషత్ ముఖ్య నిర్వాహణాధికారి కృష్ణ రెడ్డి, డి.ఆర్.డి.ఏ. ప్రాజెక్ట్ డైరెక్టర్ యం.ఉ పేందర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సునంద, సంబంధిత మండలాల మండల పరిషత్ డెవలప్ మెంట్ అధికారులు, తహసిల్దార్ లు , డివిజనల్ ప్రాజెక్టు అధికారులు మండల స్థాయి అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నంలో ఎగిరేది కాంగ్రెస్ జండే: ధీమా వ్యక్తం చేసిన కౌన్సిలర్ సునీల్



ఇబ్రహీంపట్నం జూలై తేదీ 27 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని తుర్కయంజాల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ కాకుమాను సునీల్ బుధవారం రోజు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వరంగల్ డిక్లరేషన్ తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపుమేరకు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని విజృంభించేలా పేదల సమస్యలపై నిరంతరం అధికార పార్టీపై ధ్వజమెత్తుతూ ప్రజా సంక్షేమం కోసం ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూ కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుంది. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ గతంలో రాజీవ్ గాంధీ గృహకల్ప ఇండ్లు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ ది అన్నారు. నిరుపేదల కోసం సొంతంగా ఇల్లు కట్టించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ఆ పేరుని వాడుకొని డబల్ బెడ్ రూమ్ పేర్లతో పేరు మార్చి కెసిఆర్ మేనిఫెస్టోలో పెట్టుకున్నారని అన్నారు. నేటి తెరాస ప్రభుత్వం పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు, దళితుడికి మూడెకరాల భూమి ఇస్తానని మభ్యపెట్టిన కెసిఆర్ ను గద్దతింపే రోజులు దగ్గరపడ్డాయని అదేవిధంగా రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలు కేసీఆర్ కి తగు బుద్ధి చెప్తారని తెలిసి చెప్పారు. రాబోయే రోజుల్లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో రెపరెపలాడేది కాంగ్రెస్ జెండా అని కౌన్సిలర్ కాకుమాను సునీల్ తెలిపారు.

ప్రజాపాలన

సంపాదకీయం

గురువారం 28, జులై 2022

# ఆదివాసీకి అడవి మిగిలేది రాజ్యాధికారంతోనే!

ఇటీవల మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం మాకులపేట గ్రామ పరిధిలోని కోయపోషగూడలో ఆదివాసులపై పోలీసులు వందలాదిగా దాడి చేసిన దృశ్యాలు, బాధితుల రోదనలు, ఆవేదనలు మీడియాలో రికార్డు అయ్యాయి. కేసీఆర్ ప్రభుత్వం ఆదివాసుల పట్ల ఘోరంగా, నీచంగా, అమానవీయంగా ప్రవర్తించింది. మహిళలను బట్టలు ఊడిపోయే విధంగా కొట్టుకుంటూ ఈడ్చుకెళ్లడం, గుడిసెలు పీకేయడం, ఆస్తుల ధ్వంసం, మొదలైనవి గత ఎనిమిదేళ్లుగా తెలంగాణలో సర్వసాధారణంగా మారిపోయింది. ముఖ్యంగా ఆదిలాబాద్, తూర్పు కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాలలో ఆదివాసీ పోడు సాగుదారులపై ప్రతిరోజు దాడులు, అక్రమ కేసులు పెట్టి నిర్బంధించడం సర్వసాధారణమైపోయింది. అడవి ప్రాంతంలో వ్యవసాయం చేసుకోవడానికి వీల్లేకుండా గూడేల చుట్టూ కందకాలు తవ్వుతున్నారు. వ్యవసాయ పనిముట్లు, ట్రాక్టర్లు స్వాధీనం చేసుకుంటున్నారు. పంటచేలను దున్ని ధ్వంసం చేస్తున్నారు. గ్రామాలు, గూడేలు, గుడిసెలు అని తేడా లేకుండా కూల్చి కాల్చి వేస్తున్నారు. ఫారెస్టు, పోలీసు విభాగాలు సృష్టిస్తున్న ఈ విధ్వంసం అడవిపైన, ఆదివాసులపైన విదేశీ బలగాల దాడిని గుర్తుకు తెస్తుంది. ఇక్కడ రాజ్యాంగం, చట్టాలు, మానవ హక్కులు అన్ని ఖాకీ బూట్ల కింద లేత మొక్కల వలె నలిగిపోతున్నాయి. ముఖ్యమంత్రి కేసీఆర్ పోడు సాగుదార్లకు పట్టాలిస్తానని జూల్కై 10, 2019న అసెంబ్లీలో ప్రకటించారు. 3.5 లక్షల దరఖాస్తులు స్వీకరించినా నేటికీ ఎవరికి ఒక్క హక్కు పత్రం ఇవ్వలేదు. ఈ దరఖాస్తుల ప్రకారం 13 లక్షల ఎకరాలకు పైగా భూములకు పట్టాలివ్వాలి. కానీ మూడు ఎకరాల భూమి, 12 శాతం రిజర్వేషన్లవలె ఈ వాగ్దానం కూడా గోదావరిలో కలిసిపోయింది. 2005 డిసెంబర్ 13 వరకు అటవీ భూములు సాగుచేసుకుంటున్న ఆదివాసులకు, 1930 నాటికి సాగులోనున్న ఆదివాసీయేతరులకు మాత్రమే భూమి హక్కు పట్టాలు ఇవ్వాలని చట్టం చెప్పింది. అయినప్పటికీ పట్టాలివ్వడంలో జాప్యం ఎందుకు జరుగుతోంది? ద్రౌపది ముర్మ అనే ఆదివాసీ మహిళను రాష్ట్రపతిగా కూర్చోబెట్టుకున్న సందర్భం ఇది. కానీ, ఆమె సమూహానికే చెందిన మహిళల వస్త్రాపహరణం జరుగుతోంది. ఇప్పటివరకు ఉన్న అటవీ హక్కుల చట్టం 2006 (ఎఫ్.ఆర్.ఎ.)కు జూన్ 28, 2022న కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ ద్వారా ఎలాంటి చర్చా లేకుండా, ఆదివాసుల అంగీకారంతో సంబంధం లేకుండా, పెసా-2013 భూసేకరణ చట్టంతో సంబంధం లేకుండా అటవీ భూముల్ని వివిధ ప్రాజెక్టులకు అప్పచెప్పే ప్రక్రియకు కొత్త నిబంధనలను చేర్చి అటవీ హక్కుల చట్టాన్ని రద్దుచేసే కుట్ర ఎందుకు చేస్తున్నారు. ఇదంతా సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ నినాదంతో, ద్రౌపదిని చూపించి, ప్రైవేటు శక్తుల కోసం ఆదివాసీ హక్కులను కాలరాయడానికే కాదా? ప్రైవేటీకరణ పథకాలను మరింత తీవ్రం చేసి అడవిని అమ్మివేయడానికే కాదా? కొత్త నిబంధనల ప్రకారం ఇక నుంచి అభివృద్ధి పేరుతో చేపట్టే పథకాల అమలు సందర్భంగా తమ ఇష్టానుసారంగా పనులు చేపట్టేందుకు ఆదివాసుల అనుమతి లేకుండా భూముల కేటాయింపు, అడవి నరికివేతకు అనుమతినిచ్చింది కేంద్ర ప్రభుత్వం. నష్ట పరిహారం చెల్లించే విధానం ప్రైవేటు సంస్థలకు అనుకూలంగా మార్చింది. పాత నిబంధనావళి ప్రకారం మౌలిక వసతుల అభివృద్ధికి సంబంధించిన ఎలాంటి నిర్మాణం చేపట్టాలన్న అక్కడ నివసిస్తున్న ఆదివాసుల అంగీకారం తప్పనిసరి. అటవీ భూములను ప్రభుత్వాలు ఏకపక్షంగా ఏ అవసరం పేరుతోనైనా వాడుకోగూడదు. ఈ నిబంధనలను ఎత్తివేసి అడవులను గుండుగుత్తగా కార్పొరేట్‌శక్తులకు ధారాదత్తం చేయడమే ప్రభుత్వం ఉద్దేశం. సొంత ఆస్తి ప్రాతిపదికపై ఏర్పడ్డ 'నాగరిక' రాజ్యాలన్నీ అడవిపైనా, ఆదివాసులపైనా దండయాత్ర చేసినవే, చేస్తున్నవే. వీటికి ఆదివాసుల ప్రతిస్పందనే తిరుగుబాట్లు. అటవీ ప్రాంతాలను ఆధీనంలోకి తెచ్చుకోవడానికి బ్రిటిష్ నిజాంల కాలంలో ఎన్నో కుట్రల అనంతరం తొలిసారి 1865 సంవత్సరంలో భారత అటవీ హక్కుల చట్టం రూపొందింది. ఈ చట్టాన్ని అమలు చేయడానికి 1868లో అటవీశాఖ ఏర్పడ్డది. ఆ తర్వాత ఎన్నో దిద్దుబాటులతో, చేర్పులతో చట్టాలు వచ్చాయి. ఇన్ని చట్టాలున్న తర్వాత కూడా డ్యాములు, గనులు, రహదారులు, పరిశ్రమలు, విమానాశ్రయాలు, గ్యాస్ బావులు, పైపులైన్లు, ప్రత్యేక ఆర్థిక మండలాలు, అభయారణ్యాలు, వన్యప్రాణి సంరక్షణ కేంద్రాలు, రక్షిత అడవులు, ఫైరింగ్ ప్రాక్టీస్ కేంద్రాలు, ప్లాంటేషన్లు మొదలగునవి వాటికి ఎన్నో అనుమతులిచ్చారు. అభివృద్ధి ముసుగులో అడవిని ధ్వంసం చేసి, ఆదివాసులను తరిమివేసి, వనరులను విచ్చలవిడిగా లూటీ చేసే సామ్రాజ్యవాద అనుకూల నమూనాలను అమలు జరిపారు. ఫలితంగా ప్రకృతి, అడవి, ఆదివాసుల జీవితాలు దిగజారాయి. వివిధ పాలక ముఠాల ఆధ్వర్యంలో నెలకొంటున్న దోపిడీ ప్రభుత్వాలన్నీ అడవిని చెరబట్టినవే. ఈ వరుసలో పోడు భూముల సాగుదారులకు పట్టాలివ్వకపోవడం, పట్టాదారులను సైతం వారి మాతృభూమి నుంచి తరిమివేయడం జరుగుతోంది. రెవెన్యూ, పోలీసు, అటవీశాఖలను బలోపేతం చేసుకున్న కేసీఆర్ పోడు భూములకు పట్టాలివ్వకుండా ఈ యంత్రాంగాన్ని ఉసిగొల్పడం ఈ కుట్రలో భాగమే. కేసీఆర్ ఒక సందర్భంలో అడవి ఆదివాసులది కాదు అని ప్రకటించిండు. మోదీ అటవీ హక్కుల చట్టానికి (2006) కొత్త నిబంధనలు చేర్చడం కూడా ఇందులో భాగమే. నేడు అడవి ప్రాంతాలలో ఆదివాసీలు మైనారిటీ అయ్యారు. అడవికి ఆదివాసీ పరాయివాడయ్యాడు, దురాక్రమణదారుడై పోయాడు. మైదాన ప్రాంతం నుంచి వచ్చి అడవిలో స్థిరపడిన వలస భూస్వాముల వద్ద కూలీలుగా, పాలేర్లుగా, జీతగాళ్ళుగా మార్చబడ్డారు. ఇందుకోసం వలసాధిపత్యాన్ని ఆమోదించే బానిస మనస్తత్వాన్ని, దాని బ్రాహ్మణీయ భావజాలాన్ని ఈనాటి పాలకులు విస్తృతంగా బోధిస్తున్నారు. అందుకే ఇప్పుడు ఆదివాసులు మరింత చైతన్యవంతంగా సంఘటితం కావాలి. వందల సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న చట్టాలన్నీ నిర్వీర్యమై ఉన్నవాడికి అనుకూలంగా మారిపోయాయి. కావున వీటిపై ఉన్న భ్రమలను వదులుకోవాలి. సమస్త అటవీసంపదపై సర్వాధికారాలు ఆదివాసీల చేతిలో రాజ్యాధికారం ఉన్నప్పుడే సాధ్యమౌతుందని గ్రహించాలి.

# పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ఎక్కడుంది?






భారతదేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం విజయవంతంగా అమలవుతోందని చెప్పుకుంటాం. కానీ పార్లమెంట్ సమావేశాలు జరిగినప్పుడల్లా అసలు పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ఎక్కడుందన్న అనుమానం కలుగుతుంది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమై ఏడు రోజులైనప్పటికీ ఒక్క రోజు కూడా పార్లమెంట్ సరిగ్గా సాగలేదు. పార్లమెంట్ ముఖాన్ని తొలిసారి చూస్తున్న కొత్తగా ఎంపికైన కొన్ని పార్టీల ఎంపీలు ఓనమాలు కూడా నేర్చుకోకముందే మొదటి రోజు నుంచే వెల్‌లోకి దూసుకువచ్చి సస్పెన్షన్‌కు గురవుతున్నారు. సభలో అన్నిటికంటే ముందుగా దేశంలో పెరుగుతున్న ధరలు, జీఎస్టీ పెంపు, అగ్నిపథ్, నిరుద్యోగం లాంటి అంశాలపై చర్చించి జవాబివ్వాలని ప్రతిపక్షాలు చేస్తున్న డిమాండ్‌ను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ప్రతిపక్షాలు ప్రవేశపెడుతున్న వాయిదా తీర్మానాలను సభాపతులు బుట్టదాఖలు చేస్తున్నారు. కనీసం సభా వ్యవహారాల కమిటీ సమావేశాల్లో కూడా కీలక అంశాలపై చర్చకు సమయాన్ని కేటాయించేందుకు ప్రభుత్వం మనస్ఫూర్తిగా ముందుకు రావడం లేదు. పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమైనప్పుడల్లా ప్రతిపక్షాలు లేవనెత్తే ప్రతి అంశంపై చర్చించడానికి తాము సిద్ధమని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి అంటూనే ఉంటారు కానీ సభలు సమావేశమైన తర్వాత అలాంటి సుహృద్భావ వాతావరణం మాత్రం కనపడదు. పార్లమెంటరీ రాజకీయాలను అర్థం చేసుకోవాలంటే చట్టసభల నియమ నిబంధనల పట్ల అవగాహన ఉండాలి. గతంలో పైకి అత్యంత తీవ్రంగా కనిపించిన సమస్య ఉన్నట్లుండి చల్లారిపోయేది. సభ ఈ రోజు కూడా సజావుగా సాగదేమో అనుకుని గ్యాలరీలోకి ప్రవేశించేసరికి అధికార, ప్రతిపక్షాలు హాయిగా నవ్వుకుంటూ సభా కార్యకలాపాలను సజావుగా నడిపిస్తూ కనపడేవారు. ఒక రోజు తీవ్రంగా ఘర్షణ పడి అధికారపక్షం వేసే ప్రతి అడుగునూ అడ్డుకునే విపక్ష సభ్యులు మరునాడు ఏమీ ఎరుగనట్లు మౌనంగా ఉండిపోయేవారు. పార్లమెంట్‌ను నడిపించేందుకు రాజనీతిజ్ఞత అవసరం. ఒక్కోసారి చిన్న చిరునవ్వు, స్నేహపూర్వక కరచాలనం అతి పెద్ద సమస్యను కూడా పరిష్కారమయ్యేలా చేస్తాయి. మిత్రులను మంచి మిత్రులుగా, శత్రువులను తటస్థులుగా, తటస్థులను మిత్రులుగా మార్చుకోగలగడమే సరైన రాజనీతికి, నిర్వహణా శక్తికి నిదర్శనం. నిజానికి గతంలో సభల నిర్వహణ సజావుగా సాగే విషయంలో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కీలకపాత్ర పోషించేవారు. కాంగ్రెస్ హయాంలో గులాంనబీ ఆజాద్, కమల్‌నాథ్‌లు ప్రతిపక్ష నేతలతో నేరుగా సంబంధం పెట్టుకుని వివాదాస్పద అంశాలపై ఇరు వర్గాల మధ్య సయోధ్య కుదుర్చుకునేవారు. వెంకయ్యనాయుడు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిగా ఉన్న కాలంలో తొలి రోజుల్లో ఇలాంటి వాతావరణమే కనపడేది. ప్రధానమంత్రి తన ప్రిన్సిపల్ సెక్రటరీగా నృపేంద్ర మిశ్రా అనే అధికారిని నియమించుకునేందుకు సంబంధించిన ఒక ఆర్డినెన్స్ బిల్లుపై 2014లో వర్షాకాల సమావేశాల్లో కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, ఆర్‌జెడి, సిపిఐ(ఎం), అన్నాడిఎంకె, ఎస్పీ, డిఎంకెతో పాటు అనేక ప్రతిపక్షాలు తీవ్ర నిరసన వ్యక్తం చేశాయి. కాని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిగా వెంకయ్యనాయుడు రంగంలోకి దిగిన తర్వాత పరిస్థితి మారిపోయింది. టెలికమ్యూనికేషన్ల మంత్రి రవిశంకర్ ప్రసాద్ బిల్లును ఓటింగ్‌కు ప్రవేశపెట్టినప్పుడు ఆ బిల్లును కాంగ్రెస్, ఆర్‌జెడి, సిపిఐ(ఎం) సభ్యులు తప్ప ఎవరూ వ్యతిరేకించలేదు. "ఒక అధికారి నియామకం ఏమైనా దేశ ప్రయోజనాలకు వ్యతిరేకమా? లేక సైద్ధాంతిక అంశమా? ఎందుకు అనవసరంగా వ్యతిరేకిస్తున్నారు?" అని వెంకయ్య జయలలిత, మమతా బెనర్జీ, ములాయం సింగ్ యాదవ్, మాయావతి, శరద్ పవార్, కనిమొళి, శరద్ యాదవ్ తదితరులను అడిగారు. చివరకు ఇతర పార్టీలు సహకరించకపోవడంతో కాంగ్రెస్ కూడా వాకౌట్‌తో సరిపెట్టుకుంది. 2016 జనవరిలో జీఎస్టీ బిల్లుకు ప్రతిపక్షాల మద్దతును పొందేందుకు చేసిన ప్రయత్నాల్లో భాగంగా వెంకయ్యనాయుడు కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీని కూడా కలుసుకున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్వయంగా సోనియా, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ లను తేనీటి విందుకు ఆహ్వానించి ఈ అంశంపై చర్చించారు. మోదీ ప్రభుత్వం ఏర్పడిన తొలి సంవత్సరాల్లో రాజకీయ సుహృద్భావ వాతావరణం ఉండేదని చెప్పేందుకు ఇది నిదర్శనం. కాని క్రమక్రమంగా ఈ వాతావరణం మాయమైపోయింది. 2016 జూలైలో వెంకయ్యను పార్లమెంటరీ వ్యవహారాల శాఖ నుంచి తప్పించి సమాచార, ప్రసార శాఖను కేటాయించారు, ఆయన స్థానంలో వచ్చిన అనంతకుమార్ అంత సమర్థవంతంగా పనిచేయులేకపోయారు. క్రమంగా ప్రతిపక్షాలకూ, ప్రభుత్వానికీ మధ్య ఘర్షణ వాతావరణం పెరగడమే కానీ, తగ్గిన దాఖలాలు కనపడలేదు. మోదీ రెండోసారి ప్రధానమంత్రి అయిన తర్వాత సంఘర్షణ మరింత పెరుగుతూ వస్తోంది. ఇప్పుడైతే అధికార, ప్రతిపక్షాల మధ్య పరిస్థితి పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేలా మారింది. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి ఫలానా బిల్లును ఫలానారోజు ఆమోదించాల్సిందేనని సభాపతులకు చెప్పడం తప్ప ఏమీ చేయలేకపోతున్నారు. ప్రతిపక్షాలు ఎంత గందరగోళం రేకెత్తించినా తమకు అవసరమైన బిల్లులను ఆమోదింపచేసుకోవడం ప్రభుత్వానికి ఆనవాయితీ అయిపోయింది. అంతేకాదు, ప్రతిపక్షాలు ఎంత తీవ్రమైన సమస్యను లేవనెత్తినా వారికి జవాబివ్వనవసరం లేదని ప్రభుత్వంలో ఉన్నవారు భావించే పరిస్థితి ఏర్పడింది. ఈ పరిణామం జరగడానికి ప్రధాన కారణం ప్రజలు రెండోసారి కూడా నరేంద్రమోదీ సారథ్యంలో బిజెపిని ఎన్నుకోవడం, ప్రతిపక్షాలను తిరస్కరించడం. 2019కి ముందు పెద్ద నోట్ల రద్దుపై ప్రతిపక్షాలు ఎంత తీవ్ర స్వరాన్ని వినిపించినా మోదీ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ మరింత కుంచించుకుపోయింది. ఆ తర్వాత సిఏఏ, సాగు చట్టాలు, రాఫెల్ యుద్ధ విమానాల కొనుగోలు, లఖింపూర్ ఖేరీలో వాహనం కింద నలిగి రైతులు మరణించడం, ధరల పెరుగుదల మొదలైన అనేక అంశాలపై కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షాలు ఉభయ సభలను రోజుల తరబడి ప్రతిష్టంభింప చేశాయి. కాని ఉత్తరప్రదేశ్‌లో కూడా రెండోసారి బిజెపి ఘన విజయం సాధించింది. అనేక ఇతర రాష్ట్రాల్లో బిజెపి తిరిగి అధికారంలోకి రాగలిగింది. ప్రతిపక్షాలు బలహీనమవుతున్నకొద్దీ వాటిని మరింత బలహీనం చేసేందుకు బిజెపి అనేక ఎత్తుగడలను ప్రయోగించి పలు రాష్ట్రాల్లో ఎమ్మెల్యేలను, ముఖ్య నేతలను తమ వైపుకు తిప్పుకుని అధికారాన్ని హస్తగతం చేసుకున్నది. 2014లో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దేశంలో ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ దాడులు పెరిగిపోయాయని, 2019లో మోదీ తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈడీ మరింత విజృంభించిందని కేంద్ర ఆర్థిక శాఖ సహాయమంత్రి పంకజ్ చౌధురి సోమవారం లోక్‌సభలో అంగీకరించారు. 2014-15లో ఈడీ చేపట్టిన కేసుల సంఖ్య 1,093 కాగా, 2021-22 నాటికి ఈ సంఖ్య అయిదురెట్లకు పెరిగి 5,493 కేసులకు చేరుకున్నదని ఆయన చెప్పారు. గత పదేళ్లలో ఈడీ విదేశీ మారకద్రవ్య నిర్వహణ చట్టం కింద 24,893 కేసులను, మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద 3,985 కేసులను చేపట్టిందని ఆయన చెప్పారు. మోదీ హయాంలో రాజకీయ ప్రత్యర్థులను బలహీనపరిచేందుకు కేంద్ర సంస్థలను ప్రయోగిస్తున్నారని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలకు కేంద్ర మంత్రి ఇచ్చిన సమాచారం బలం చేకూరుస్తోందా? ఏమైనా ప్రతిపక్షాలన్నా, వారి నిరసనలన్నా ప్రభుత్వానికి లెక్కలేకుండా పోయిందని అర్థమవుతోంది. అసలు వారితో చర్చించడమే అనవసరమని ప్రభుత్వం భావిస్తోంది, ఏ విధంగానైనా తాము అధికారంలోకి రాగలమన్న ధీమా, సభ్యులను సస్పెండ్ చేసి మరీ బిల్లులను ఆమోదించుకోగలమన్న ధైర్యం ప్రభుత్వానికి ఏర్పడింది. తద్వారా ధరల పెరుగుదల, అగ్నిపథ్ వంటి కీలక అంశాలపై ప్రభుత్వం ఏమనుకుంటుందో తెలుసుకునే అవకాశం ప్రజలకు లేకుండా పోతోంది.

ఇవాళ దేశంలో అసాధారణమైన రీతిలో ద్రవ్యోల్బణం కొనసాగుతోంది. నిత్యావసర వస్తువుల దిగుమతి వ్యయం తీవ్రంగా పెరిగింది. పెట్రోలు, డీజిల్, గ్యాసు, వంటనూనెల ధరలే కాక, ప్రతి నిత్యావసర వస్తువు ధరా ఆకాశానికి అంటింది. పైపెచ్చు ఆహార పదార్థాలపై కూడా జీఎస్టీ వడ్డింపులు పెరిగాయి. వీటన్నిటికీ సమాధానాలు ఇవ్వమని ప్రతిపక్షాలు కోరితే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కొవిడ్‌తో బాధపడుతున్నారని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి విచిత్రమైన సమాధానం చెబుతున్నారు. ఆర్థిక మంత్రి లేకపోతే ఆర్థిక వ్యవస్థ సాగదా? పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ప్రతి అంశానికి ప్రభుత్వానికి సమష్టి బాధ్యత ఉంటుంది. ప్రధానమంత్రి కాకపోయినా, ఇతర సీనియర్ మంత్రులైనా పార్లమెంట్‌లో సమాధానం చెప్పకపోవడానికి కారణాలేమిటి? ప్రతిపక్షాలు అడిగిన ప్రశ్నలకు వారి వద్ద సమాధానాలు లేవా? లేక లెక్కలేనితనం ప్రభుత్వాన్ని ఆవరించిందా? ఏ పార్టీకైనా రాజకీయాలు, ఎన్నికల్లో విజయం సాధించడాలు అవసరమే. కానీ విజయం సాధించినంత మాత్రాన, ప్రతిపక్షాలు ఏమీ చేయలేకపోయినంత మాత్రాన పార్లమెంట్ సమావేశాలతో పాటు పార్లమెంటరీ సంప్రదాయాలు గంగలో కలుస్తున్నా పట్టించుకోకపోవడం ఆరోగ్యకర ప్రజాస్వామ్యానికి సంకేతం కాదు. కోరలు చాచిన సింహాల కింద నిర్మించిన కొత్త పార్లమెంట్ భవనంలో జరగబోయే సమావేశాలైనా సజావుగా సాగుతాయా? లేక ప్రభుత్వం ఇదే విధంగా ప్రతిపక్షాలపై కోరలు చాస్తుందా?

# అమృతోత్సవ వేళ పాలిస్టర్ జెండాలు

వైవిధ్య సంస్కృతి కల్గిన భారతవనికి త్రివర్ణ పతాకం ఒక ప్రేరణ. భారతీయ స్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనం. యావత్తు దేశాన్ని ఒకటిగా కలిపిన పతాకం అది. భారతీయ జీవన విధానంలో ఖద్దరు అంటే ఒక వస్త్ర ఉత్పత్తి మాత్రమే కాదు, అది ఒక స్వాధికారిక ప్రకటన, వలస పాలనకు వ్యతిరేకంగా అసంఖ్యాక భారతగణం గొంతెత్తిన గళం. త్రివర్ణ పతాకాన్ని జాతీయ పతాకంగా గుర్తిస్తూ రాజ్యాంగ సభ తీర్మానం చేసిన సందర్భంగా మహాత్మాగాంధీ దీన్ని కేవలం ఖద్దరులోనే తయారుచేయాలని అభిలషించారు. పుణే జైలులో చరఖాతో ఉన్న జాతిపిత ఫోటో ఇప్పటికి సుప్రసిద్ధం. అమెరికన్ ఫోటో జర్నలిస్టు మార్గరేట్ బుర్క్ వైట్ తీసిన ఫోటో ఇది. త్రివర్ణ పతాకానికీ, ఖద్దరుకు అవినాభావ సంబంధం, చారిత్రక నేపథ్యం ఉంది. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో దేశంలో ఖాదీ ఉద్యమం ఊపందుకోకముందే తెలుగునేల చేనేతకు నెలువు. శ్రీకాకుళం జిల్లా పొందూరు నుండి ప్రకాశం జిల్లా చీరాల వరకు ఖద్దరు కళకళలాడింది. 1920-30 మధ్య మహాత్మగాంధీ తెలుగునాట విస్తృతంగా పర్యటించినప్పుడు చేనేత రంగంలో తెలుగువారి కళాత్మకతను చూసి ముచ్చటపడ్డారు. చీరాల-పేరాల ఉద్యమం మొదలు విజయవాడ కాంగ్రెస్ సమావేశం వరకు ప్రతి చోటా ఖద్దరు ప్రధాన ఆకర్షణ. పింగళి వెంకయ్య రూపొందించిన స్వరాజ్య పతాకం 1921లో విజయవాడలో మహాత్ముడి నేతృత్వంలో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో ఆమోదించుకొని, భారతీయ సంపూర్ణ స్వరాజ్య పోరాటంలో ప్రధాన ఆకర్షణగా నిలిచి, స్వాతంత్ర్యానంతరం స్వల్ప మార్పులతో తొలి రాజ్యంగ సభ ద్వారా జాతీయ పతాకంగా అవతరించింది. స్వాతంత్ర్య సమరంలో జాతీయ భావోద్వేగంతో ప్రతి దేశ భక్తుడి చేతిలో ఎగిరిన త్రివర్ణం దురదృష్టవశాత్తు స్వాతంత్ర్యం అనంతరం రాష్ట్రపతి భవన్‌గా మారిన వైస్రాయి హౌజ్‌లోని దర్బార్ హాల్‌లో అధికారహోదాకు చిహ్నంగా మారిపోయింది. కేవలం ప్రభుత్వ కార్యాలయాలలో అధికారిక లాంఛనాలు, మర్యాదలు, మన్ననలకు పరిమితం కాకుండ నిండు భారతంలో అందరు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించుకోవాలన్న దిశగా పార్లమెంటు సభ్యుడు నవీన్ జిందాల్ సుప్రీంకోర్టు న్యాయవాది అభిషేక్ మను సంఘ్వీ ద్వారా చేసిన ప్రయత్నం అభినందనీయం. దీనికి కొనసాగింపుగా, ఒక్క ప్రభుత్వ లాంఛనాలకే పరిమితం కాకుండ సామాన్యులు కూడ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించే విధంగా నిబంధనలను సడలిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ సర్కారు తీసుకోన్న నిర్ణయం ప్రశంసనీయం. కానీ, ఈ సందర్భంగా జాతీయ జెండాకూ ఖద్దరుకూ ఉన్న బంధానికి స్వస్తి పలుకుతూ వాటి తయారీకి పాలిస్టర్‌ను అనుమతించడం బాధకరం. ఖరీదయిన ఖద్దరుకు బదులుగా పాలిస్టర్‌ను అనుమతించడం ద్వారా ప్రతి ఇంటా త్రివర్ణ పతాకం (హర్ ఘర్ తిరంగా) రెపరెపలాడె లక్ష్యం నెరవేరుతుందన్న వాదన సరికాదు. గాంధీ కాలం నుండి నేటి వరకు కూడా ఖద్దరు ఖరీదైనదే. సామాన్య పౌరులకు కూడ అది అందుబాటులోకి వచ్చేవిధంగా దీని ఉత్పత్తిని ప్రోత్సహిస్తే ఖద్దరు తయారీ రంగాన్ని ఆదుకొన్నవారవుతారు. విదేశాలలోని భారతీయ ఎంబసీల నుండి మొదలు గ్రామపంచాయితీ కార్యాలయాల వరకు ప్రస్తుతం దేశంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు జాతీయ జెండాలను సరఫరా చేసే కర్ణాటకలోని బింగరి గ్రామం చేతివృత్తి పరిశ్రమ తరహాలో జాతీయ పతాక ఉత్పత్తిని దేశ వ్యాప్తంగా విస్తరించవచ్చు. అలా అంతరిస్తున్న చేనేతను ప్రోత్సహించడానికి బదులుగా పాలిస్టర్ జెండాల వాడకాన్ని అనుమతించడం ఆమోదయోగ్యంగా లేదు. పాలిస్టర్ తయారీకి అవసరమయ్యే ముడిసరుకు అత్యధికంగా దిగుమతయ్యేది చైనా నుండే. అందువల్ల, పాలిస్టర్ వినియోగం అంటే పరోక్షంగా చైనాను ప్రోత్సహించడమే.

# కుట్టు పనులలో నైపుణ్యం సాధించండి

## కుటుంబ పోషణకు మీ వంతు ఆర్థిక సహకారం అందించండి

## బ్రెడ్ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ సత్తయ్య



వికారాబాద్ బ్యూరో 27 జూలై ప్రజాపాలన : కుట్టు పనులలో నైపుణ్యం సాధించి కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలబడాలని బ్రెడ్ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ సత్తయ్య అన్నారు. బుధవారం బ్రెడ్ స్వచ్ఛంద సంస్థ వికారాబాద్ ఆధ్వర్యంలో మొయినాబాద్ లోని శిక్షణ కేంద్రంలో 40 మంది మహిళలకు ఉచిత కుట్టు పనులలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిద్దులూరు గ్రామ సర్పంచ్ బంటు ఆంజనేయులు ముదిరాజ్ వికారాబాద్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు ద్యాచారం పాండు రవి కుట్టు మిషన్ల శిక్షకురాలు ఉమారాణి ఆధ్వర్యంలో శిక్షణార్థులకు ఉచితంగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 రోజుల పాటు ఉచితంగా కుట్టు పనులలో వివిధ రకాల కుట్టు పనులను శిక్షకురాలు ఉమారాణి అందించనున్నారని పేర్కొన్నారు. మంచి నైపుణ్యం సాధించి కుటుంబ కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలబడాలని హితవు పలికారు. మహిళలు తమ కాళ్ళ మీద తాము నిలబడే విధంగా ఆర్థిక ఇబ్బందులను తట్టుకొని ఎదగాలని సూచించారు. భర్త సంపాదనతో పాటు మీ సంపాదన కూడా తోడైతే కుటుంబానికి ఆర్థికంగా ఏ ఇబ్బంది రాదని విశ్వాసం వ్యక్తం చేశారు. ఉచితంగా ఇచ్చే కుట్టు పనిని నిర్లక్ష్యం చేయకుండా ఏకాగ్రతతో నేర్చుకోవాలని కోరారు. నేటి మహిళలు యువతులు బాలికలు వివిధ రకాల డిజైన్లతో కూడిన కుట్టు పనుల వస్త్రాలను ధరించుటకు ఆసక్తి చూపుతున్నారని గుర్తు చేశారు. స్వయం శక్తితో సంపాదించే డబ్బులకు విలువ గౌరవం ఎక్కువగా ఉంటుందని హితోక్తి పలికారు. కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలవాలంటే ఏదో ఒక పనిని నైపుణ్యంతో నేర్చుకోవాలని సూచించారు. పట్టుదలతో క్రమశిక్షణతో ఏకాగ్రతతో అనుకున్న లక్ష్యాన్ని చేరుటకు గమ్యాన్ని వీడ రాదని హితవు పలికారు. సాధించాలనే తపనతో ముందుకు సాగాలని పేర్కొన్నారు. తాను నేర్చుకున్న పనిని ఇతరులకు నేర్పించడంతో ఆర్థికంగా లబ్ధి పొందవచ్చని తెలిపారు. ఉద్యోగాల వైపు చూడకుండా తామే స్వయంగా ఆర్థికంగా ఎదిగేందుకు అవకాశాలు సృష్టించుకోవచ్చని గుర్తు చేశారు. తాను ఆర్థికంగా ఎదుగుతూ ఇతరులకు కూడా తోడ్పడాలని సూచించారు.

## భవిష్యత్ తరాలు చెప్పుకునే విధంగా అభివృద్ధి : కార్పొరేటర్ హమీద్ పటేల్



శేరిలింగంపల్లి – ప్రజా పాలన/ జూలై 27 :భవిష్యత్ తరాలు చెప్పుకునే విధంగా అభివృద్ధి చేపడుతూ, పక్కా ప్రణాళికతో సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తున్నామని కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ అన్నారు. బుధవారం కొండాపూర్ డివిజన్ పరిధిలోని రాజా రాజేశ్వరి కాలనీలో 50 లక్షలు అంచనా వ్యయంతో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ విచ్చేసి పనుల తీరును పరిశీలించారు.



ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, ప్రజలకు ఇబ్బంది లేకుండా పనులను పూర్తి చెయాలని కాంట్రాక్టర్ కు, జీహెచ్ఎంసి సిబ్బందికి సూచించారు. అభివృద్ధి పనులలో నాణ్యత లోపిస్తే సహించేది లేదని అన్నారు. అనంతరం రాజా రాజేశ్వరి కాలనీలో స్థానిక ప్రజలు, నాయకులతో కలసి పాదయాత్ర చేసి సమస్యలను తెలుసుకున్నారు. కొన్ని చోట్ల మిగిలి ఉన్న మంజీరా మంచి నీటి పైపు లైను పనులు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా రాజా రాజేశ్వరి కాలనీలో కొన్ని చోట్ల వివిధ రకాల మొక్కలను కార్పొరేటర్ హమీద్ పటేల్ స్థానిక నాయకులతో కలసి నాటారు. ఈ కార్యక్రమంలో రాజా రాజేశ్వరి కాలనీ ప్రెసిడెంట్ విజయకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ మధు ముదిరాజ్, తెరాస సీనియర్ నాయకులు రూప రెడ్డి, దీపక్ కచ్చావా, శ్రీనివాస్ ముదిరాజ్, శ్రీకాంత్, శ్రవణ్, విశ్వేశ్వర రావు, శివ ముదిరాజ్, సంతోష్, వెంకటేశ్వర రెడ్డి, కొండల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట: ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి



మేడిపల్లి, జూలై27 (ప్రజాపాలన ప్రతినిధి) :ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని దేవాలయాల సమగ్ర అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం రాజీలేని కృషిని కొనసాగిస్తుందని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి పేర్కొన్నారు. హబ్సిగూడలోని ఉప్పల్ ఎమ్మెల్యే నివాసంలో బుధవారం ఆషాడ మాస బోనాల జాతరకు సంబంధించి మిగిలిన చెక్కులను ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆషాడ మాస బోనాల జాతర ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని అవసరమైన నిధులను అమ్మవార్ల దేవాలయాలకు ప్రతి ఏటా కేటాయిస్తుందన్నారు. ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని 130 దేవాలయాలకు గాను 36 లక్షల 75 వేల రూపాయల చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు.

## కోతకు గురైన పంట చేనులు, బ్రిడ్జిను పరిశీలించిన ఎమ్మెల్యే రేఖనాయక్



జన్నారం, జూలై 27, ప్రజాపాలన: మండలంలోని రాంపూర్, కొత్తపేట గ్రామాలను ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖనాయక్ .బుధవారం పర్యాటించారు, ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా జన్నారం మండలం రాంపూర్ గ్రామంలో ఇటీవల ఎడతెరుపులేని వానాలకు వరదలకు పంట చేనులు మైదానాముల మారిన భూములు పంట నష్టపోయిన రైతుల పరమార్శించారు, రైతుల కష్టాలను తెలియపరచి నష్టా పరిహారం ప్రభుత్వం ద్వారా అందింస్తామని తెలిపారు. అదేవిధంగా కొత్తపేట గ్రామానికి వేల్లే బ్రిడ్జి కోతకు గురికావడం జరిగిందని స్థానిక గ్రామస్థులు ఎమ్మెల్యే కు సూచించారు. అ బ్రిడ్జి మరమ్మతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళుతానని పేర్కొన్నారు. స్థానిక ప్రజలకు ప్రయాణ రాకపోకలు కోసం బ్రిడ్జిను కొత్తగా పూనప్రారంభిస్తమన్నారు, ఈ కార్యాక్రమంలో మండల అధ్యక్షుడు రాజారాం రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గోట్లా రాజేష్, నాయకులు భరత్ కుమార్, సతీష్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## అంటువ్యాధులు ప్రబలకుండా అప్రమతం కావాలి: ఎంపీడీవో కె జమలారెడ్డి



పాలేరు జూలై 27 ప్రజా పాలన ప్రతినిధి :ఖమ్మం జిల్లా నేలకొండపల్లిహరితహారం పంచాయతీల లక్ష్యం ను పూర్తి చేయాలి.సీజనల్ లో అంటు వ్యాధులు ప్రబలకుండా అప్రమతం కావాలనినేలకొండపల్లి ఎంపీడీఓ కె. జమలారెడ్డి సూచించారు. మండల పరిషత్ కార్యాలయం లో బుధవారం పంచాయతీ కార్యదర్శుల సమీక్ష సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వర్షాకాలం సీజన్ ప్రారంభమైనందున్న తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం పట్ల చిత్తశుద్ధి తో పని చేయాలని ఆదేశించారు. డెంగీ జ్వరాలు రాకుండా ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మురుగు కాల్వలో ఆయిల్ బాల్స్ వేయాలని. సూచించారు. ఫీవర్ సర్వే ను వెంటనే ప్రారంభించాలని సూచించారు. తెలంగాణ క్రీడా ప్రాంగణాలు శర వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. హరితహారం లో పంచాయతీలకు ఇచ్చిన లక్ష్యం ను శరవేగంగా పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో మండల పంచాయతీ అధికారి శిష

## పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి:మేయర్ జక్క వెంకట్ రెడ్డి



మేడిపల్లి, జూలై27 (ప్రజాపాలన ప్రతిని) :లాభ పేక్ష లేకుండా పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యానికి సూచించారు. కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి వరంగల్ హైవే ప్రధాన రహదారిలో నూతనంగా ఏర్పాటు చేసిన పరమిత ఆస్పత్రి 5వ శాఖను బుధవారం నాడు డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లు, టీఆర్ఎస్ నాయకులతో కలిసి మేయర్ జక్క వెంకట్ రెడ్డి ప్రారంభించారు. గర్భిణీ స్త్రీలకు, చిన్నపిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి అత్యాధునిక సదుపాయాలు అనుభవం కలిగిన స్త్రీ వైద్య నిపుణులు, చిన్నపిల్లల జబ్బుల పట్ల అనుభవం కల్గిన వైద్యులతో అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా "పరమిత" ఉమెన్ చిల్డ్రన్స్ హాస్పిటల్ " 5వ శాఖను 62బెడ్స్,24గంటల అత్యవసర సదుపాయంతో అందుబాటులోకి తెచ్చినట్లు నిర్వాహకులు చైర్మన్ డాక్టర్. ధనరాజ్, డైరెక్టర్ శ్రీ హరీష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు కుర్ర శివకుమార్ గౌడ్, కొత్త లక్ష్మీ రవి గౌడ్, కార్పొరేటర్లు మద్ది యుగంధర్ రెడ్డి, అనంత రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కౌడే పోచయ్య, హరిశంకర్ రెడ్డి,బచ్చ రాజు, సింగిరెడ్డి పద్మారెడ్డి, సుమన్ నాయక్,నాయకులు పప్పుల అంజిరెడ్డి, బండారి రవీందర్, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, డాక్టర్లు శ్రీ విద్యా, సునీత ప్రదీప్, అవినాష్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏల నిరవధిక దీక్షకు సంఘీభావం తెలిపిన మండల బిజెపి నాయకులు

### ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్



బోనకల్, జులై 27 ప్రజా పాలన ప్రతినిధి : వీఆర్ఏలకు అసెంబ్లీలో ప్రకటించిన పే స్కేల్ జీతం జీవో విడుదల చేసి దానికి చట్ట భద్రత కల్పిస్తూ వెంటనే అమలు చేయాలని, అర్హత ఉన్న వీఆర్ఏలకు ప్రమోషన్ ఇవ్వాలని, 55 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏ కుటుంబాలలో వారసత్వ ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ స్థానిక మండల రెవెన్యూ కార్యాలయం ముందు వీఆర్ఏల జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక దీక్షకు హాజరై సంఘీభావం తెలిపి మద్దతు ప్రకటించిన బీజేపీ యువనేత బీపీ నాయక్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి జంపాల రవి, యువమోర్చా మండల అధ్యక్షులు కాలసాని పరుశురాం, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు మరీదు పరశురాముడు, జంపాల రవి, పరశురాముడు లు మాట్లాడుతూ కెసిఆర్ ,కేటీఆర్ అతని గుండాల అనుచరవర్గం తరచూ పాల్పడుతున్న భూకుంభకోణాలను బయటపడకుండా ఉండడానికి అందుకు అడ్డుగా ఉన్న వీఆర్ఏ, వీఆర్వో వ్యవస్థలను కక్షగట్టి వారి పట్ల నిరంకుశ భావంతో నిర్వీర్యం చేస్తున్నారని, వీఆర్ఏలు అడిగే డిమాండ్లు కేసీఆర్ శాసనసభలో ఇచ్చిన హామీలు మాత్రమేనని, వాటిని వెంటనే అమలు చేయాలని లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టి ప్రగతి భవన్ ముట్టడిస్తామని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ జేఏసీ నాయకులు, సేవాలాల్ సమితి సభ్యులు రమేష్ నాయక్, సైదులు, గోపి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్ఏల హామీలను నెరవేర్చాలి

### జిల్లా టిజెఏసి చైర్మన్ ముకుంద నాగేశ్వర్



వికారాబాద్ బ్యూరో 27 జూలై ప్రజా పాలన :తెలంగాణ ప్రభుత్వము శాసనసభ వేదికగా వీఆర్ఏ లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని టిజెఏసి చైర్మన్ ముకుంద నాగేశ్వర్ డిమాండ్ చేశారు. బుధవారం పరిగి పట్టణ కేంద్రంలో వీఆర్ఏలు తమ న్యాయమయిన డిమాండ్ల సాధన కొరకు చేస్తున్న నిరవధిక సమ్మెకు టీజేఏసీ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నిండు శాసనసభలో గతంలో ప్రకటించిన విధంగా 2012 నుండి 2014 వరకు ప్రత్యక్షంగా ఏపీపీఎస్సీ నియమించిన వీఆర్ఏల సర్వీస్ ను రెగ్యూలరైజ్ చేయడంతో పాటుగా పేస్కేల్స్ జీవోను తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అర్హులైన వీఆర్ఏ లకు హెల్త్ కార్డులు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. పదవీ విరమణ పొందిన వీఆర్ఏ లకు పెన్షన్ సదుపాయాన్ని కల్పించాలని సూచించారు. అర్హత కలిగిన వీఆర్ఏ లకు ప్రమోషన్స్ ఇవ్వాలన్నారు. నిండు శాసనసభలో ముఖ్యమంత్రి వీఆర్ఏ లకు ఇచ్చిన హామీలను త్వరితగతిన నెరవేర్చి శాసనసభ గౌరవాన్ని కాపాడాలని కోరారు.

## మినీ అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ కేంద్రాలుగా మార్చాలి




మంచిర్యాల టౌన్, జూలై 27, ప్రజాపాలన: మినీ అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ కేంద్రాలుగా మార్చాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటి పిలుపు మేరకు బుధవారం రోజున జిల్లా కేంద్రంలోని ఐసిడిఎస్ పిడి కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు భానుమతి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 12వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన సర్కులర్ లో జనాభా, లబ్ధిదారుల ప్రాతిపదికన అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ కేంద్రాలుగా మారుస్తామని ప్రకటించిందని, కాని మినీ అంగన్వాడి కేంద్రాలు దాదాపు చిన్న గ్రామాలు, తండాలు, గూడేలల్లో ఉంటాయని జనాభా కూడా తక్కువ ఉంటుందని దీనివల్ల లబ్దిదారుల సంఖ్య తగ్గుతుందని వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మినీ అంగన్వాడీల బాధలు అర్థం చేసుకొని ఎలాంటి షరతులు లేకుండా మెయిన్ కేంద్రాలుగా మార్చాలని డిమాండ్ చేశారు. లేనియెడల సిఐటియు ఆధ్వర్యంలో మినీ అంగన్వాడీల పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్యామల, విజయ, శోభ, యశోద, వీణ, మహేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

# బూస్టర్ డోస్ తీసుకోవాలి: ఎంపీడీవో



మధిర జులై 27 ప్రజాపాలన ప్రతినిధి కోవిడ్ టీకా తీసుకొని ఆరు నెలలు పూర్తయిన వారందరూ బూస్టర్ డోస్ తీసుకోవాలని ఎంపీడీవో కుడుముల విజయభాస్కర్ రెడ్డి కోరారు. బుధవారం మండలంలోని నిధాన పురం గ్రామంలో కొనసాగుతున్న బూస్టర్ డోస్ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూస్టర్ డోస్ తీసుకోవడం వల్ల ఎటువంటి ఆరోగ్య సమస్యలు రావన్నారు. ప్రతి గ్రామంలో వైద్య సిబ్బంది కోవిడ్ టీకా రెండు డోసులు తీసుకొని ఆరు నెలలు పూర్తయిన వారందరికీ బూస్టర్ డోస్ ఇవ్వటం జరుగుతుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాదా కృష్ణారెడ్డి మండల వ్యవసాయాధికారి శ్రీనివాసరావు గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అమరవాది సత్యనారాయణ రెడ్డి ఏఎన్ఎం రాజ్యలక్ష్మి సెక్రటరీ హరి ఆశా కార్యకర్తలు పద్మ, మేరీ పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తు బంగారం అయ్యే అవకాశం





యాదాద్రి భువనగిరి జిల్లా 27 జులై ప్రజా పాలన: ఎన్.సి.సి. విద్యార్థులకు బంగారు భవిష్యత్తు అని అధికారి దూడలు వెంకటేష్ అన్నారు. విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఎన్.సి.సి. ద్వారా కలుగుతుందని ఆర్మీ అధికారులు బి.శ్రీనివాస్, భరత్ కారత్ లు అన్నారు. ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2022 సంవత్సరానికి గాను ఎన్.సి.సి. ప్రవేశాల కార్యక్రమం సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎన్.సి.సి. ద్వారా విద్యార్థుల భవిష్యత్తు బంగారం అవుతుందని, స్వీయ క్రమశిక్షణ, దేశభక్తి అలవడుతుందని, నాయకత్వ లక్షణాలు, మూర్తి మత్వ భావనలు పెంపొందుతాయని అన్నారు. అంతేకాకుండా ఎన్.సి.సి. ద్వారా భవిష్యత్తులో దేశ రక్షణకు పాల్పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ ఎన్.సి.సి. శిక్షణ ద్వారా శారీరక, మానసిక దృఢత్వం కలుగుతుందని తద్వారా భవిష్యత్తులో మంచి పౌరులుగా తయారయ్యే అవకాశం ఉందని అన్నారు. అంతేకాకుండా ఈ ఎన్.సి.సి. సర్టిఫికెట్ ద్వారా ఉన్నత స్థాయిలో చదువులు, ఉద్యోగాలు పొందే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 50 మంది విద్యార్థులను ఎన్.సి.సి. కాడేట్స్ గా సెలెక్ట్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.సి.సి. అధికారి దూడల వెంకటేష్, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు శ్యామసుందరి, శేఖర్, హరినాథ్ రెడ్డి, యోగేశ్వరరావు, సాంబశివ, ఖాజా అలీ, మురళి, నవీన్ కుమార్, రవి, వేణు, స్వర్ణలత, లక్ష్మమ్మ కవిత, విజయలక్ష్మి, మేరీ స్వరూప రాణి, మీరా తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో పచ్చదనం పెంచేందుకు నగరపాలక సంస్థ ప్రత్యేక చర్యలు

**పంచిన మొక్కలను ప్రజలు నాటి పిల్లల వలే సంరక్షించాలి**

**34వ డివిజన్‌లో ఇంటింటికి మొక్కల పంపిణీ చేసిన మేయర్ సునీల్ రావు**



కరీంనగర్ జూలై 26 ప్రజాపాలన :అంతరించిన అటవి సంపదను పెంచాలనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ హరితహారం ను ప్రతిష్ఠాత్మకంగా ప్రజల ముందుకు తెచ్చారని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. 8 వ విడుత హరితహారం లో భాగంగా మంగళవారం రోజు 34 వ డివిజన్ గోదాంగడ్డ లో స్థానిక కార్పోరేటర్ షఖీరా అంజూమ్ బర్గత్ అలీతో కలిసి ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమంలో మహిళలకు మేయర్ సునీల్ రావు 3 పండ్లు 3 పూల మొక్కల చొప్పున 6 మొక్కల ను అందించారు. పంపిణీ చేసిన మొక్కలను ఇంటి ఆవరణలో నాటీ పిల్లల వలే సంరక్షించాలని మహిళలను కోరారు. ఈ సందర్భంగా మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ... నగరపాలక సంస్థలో గత 7 విడతల్లో... పెద్ద సంఖ్యలో మొక్కలు నాటి సంరక్షించడం జరుగుతుందని తెలిపారు. 8 వ విడుత హరితహారంలో 5 లక్షల మొక్కలు నాటడమే టార్గెట్ గా నిర్ణయించుకొని ఆ దిశగా చర్యలు సాగిస్తున్నామన్నారు. నగర వ్యాప్తంగా పచ్చదనాన్ని పెంచి... ప్రజలకు స్వచ్ఛమైన వాతావరణం కల్పిస్తామన్నారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల రాష్ట్రంలో అటవి విస్తీర్ణం పెరిగి... పట్టణాల్లో కూడ పచ్చదనం కూడ పరుచుకుందన్నారు. మొక్కలు మానవ మనుగడకు జీవన ఆధారం కాబట్టి... స్వచ్ఛమైన గాలిని ఇచ్చే మొక్కలను విరివిగా పెంచాలని పిలుపు నిచ్చారు. నగరపాలక సంస్థ ద్వారా ఇప్పటికే హరితహారం కింద నగర నాటికలను ఏర్పాటు చేస్తూ... పెద్ద సంఖ్యలో మొక్కలు నాటడం జరుగుతుందని తెలిపారు. నగరంలో ఉన్న స్థలాల అనుకూలతను బట్టి యాదద్రి మియావాకీ, బ్లాక్ ప్లాంటేషన్ కూడా చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి డివిజన్ కు 4 వేల మొక్కల చొప్పున 2.40 లక్షల మొక్కలు డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగిందని తెలిపారు. అంతే కాకుండ డివిజన్ల వారిగా అవెన్యూ ప్లాంటేషన్, మియావాకీ బ్లాక్ పద్దతిలో మరో 2.60 లక్షల మొక్కల ను నాటడం జరుగుతుందని తెలిపారు. నగరపాలక సంస్థ పచ్చదనం పెంచడం కోసం ప్రతి సంవత్సరం 10% గ్రీన్ బడ్జెట్ ను కేటాయించి మొక్కలు నాటడం జరుగుతుందని తెలిపారు. నగరపాలక సంస్థ పరిదిలో 11 నర్సరీలను ఏర్పాటు చేసి మొక్కలను పెంచడం జరుగుతుందన్నారు. మహిళలు నగరపాలక సంస్థ పంచే పండ్లు పూల మొక్కలను మీ ఇంటి పరిసర ప్రాంతాల్లో గానీ కుండీలలో గాని నాటి... సంరక్షించాలని పిలుపు నిచ్చారు. అంతే కాకుండా నగరపాలక సంస్థ ద్వారా మీ డివిజన్ వీధుల్లో నాటే మొక్కలను కూడా నీరు పోసి సంరక్షించాలని కోరారు. నగరంలో ప్రభుత్వ స్థలాలు, కార్యాలయాల్లో కూడ మొక్కలు నాటేందుకు ప్రణాళికలు డెన్ ఫారెస్టు లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. హరితహారం లో మహిళలు బాగస్వాములై పెద్ద సంఖ్యలో మొక్కలు నాటి వాతావరణ సమతుల్యత ను కాపాడాలని పిలుపునిచ్చారు. నగరాన్ని హరిత కరీంనగర్ గా మార్చేందుకు మహిళలు, ప్రజలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే విద్యా సాగర్ రావు



కోరుట్ల, జూలై 27 (ప్రజాపాలన ప్రతినిధి):టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లకు అండగా అందిస్తున్న కళ్యాణ లక్ష్మి చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు బుధవారము రోజున కోరుట్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల పట్టణంలోని మొత్తం 40 మంది లబ్ధిదారులకు (40,29,669) రూపాయల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమితి అధ్యక్షులు చీటీ వెంకటరావు,ఎంపీపీ తోట నారాయణ గారు,కోరుట్ల మున్సిపల్ చైర్మన్ అన్నం లావణ్య అనిల్ , మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డమీద పవన్ టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అన్నం అనిల్, మరియు టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ మరియు ఇతర కౌన్సిలర్లు సర్పంచులు ఎంపీటీసీలు, ఏఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్, ఎమ్మార్వో, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జలశయాల వద్దకు ఎవరూ రావద్దు

**(మొదటి పేజీ తరువాయి)**ఇటువైపు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మూసీ నదిలోకి నీటిని వదులుతున్నందున అప్రమత్తంగా ఉండాలని నది పరివాహక ప్రాంతాల వారికి సూచించారు. తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని జలమండలి, జీహెచ్ఎంసీ, పోలీసుల శాఖకు సూచించారు. మూడు పోలీస్ కమిషనరేట్లతో జలమండలి నిరంతరం సమన్వయం చేసుకొంటోందని తెలిపారు. గత సంవత్సరం ఒక్క హిమాయత్ సాగర్ నుంచే 26 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు, ఈసారి రెండు జలాశయాల నుంచి గతసారి కంటే తక్కువ నీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | | | |
|---|---|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| టి.రాంబాబు | - | శేర్లింగంపల్లి | - | 6301925113 |
| సత్య కిషోర్ | - | అమీర్‌పేట | - | 6309723472 |
| బోడ మనోహర్ నంద | - | కరీంనగర్ | - | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | - | ఖమ్మం | - | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | - | మధిర | - | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | - | పాలేరు | - | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | - | మయూర్ సెంటర్ | - | 9160400339 |
| మాలేడు నరేందర్ | - | ఖమ్మం రూరల్ | - | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | - | ఖమ్మం టౌన్ | - | 9948327333 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | - | మధిర రూరల్ | - | 6305269141 |
| ఆర్.శ్రీనివాస్ | - | ఎర్రుపాలెం మండలం | - | 8501020885 |
| బుక్యా.శ్రీను | - | బోనకల్ | - | 8688810293 |
| సి.మల్లేష్ | - | ఇబ్రహీపట్నం | - | 9618028334 |
| దుంపాల రాజేష్ | - | మేడ్చల్ | - | 9000178307 |
| వై.నర్సింహులు | - | తాండూరు | - | 7207677049 |
| డి.ప్రవీణ్ కుమార్ | - | కొడంగల్ | - | 9866027635 |
| టి.సురేష్ చారీ | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| డి.భాస్కర్ | - | బెల్లంపల్లి | - | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | - | జన్నారం రూరల్ | - | 9493314399 |
| గొట్టె సురేందర్ | - | మంచిర్యాల టౌన్ | - | 9248528680 |
| గొర్లబాబూరావు | - | తల్లాడ | - | 9848236015 |


## పిల్లలకు అందించే విద్యపైనే దేశ భవిష్యత్తు : మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి



శేరిలింగంపల్లి -ప్రజాపాలన/జూలై 27 : పిల్లలకు అందించే విద్యపైనే పిల్లల భవిష్యత్తు, దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని, విద్యార్థులు కష్టపడినప్పుడే జ్ఞానార్జన సాధ్యమవుతుందని బొబ్బ చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్, మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి పేర్కొన్నారు. బుధవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ లో ఉన్న వేమన డబ్ల్యూ ఎస్ సి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు బొబ్బ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచిత నోట్ బుక్స్, పేన్సిల్స్, పెన్నులు, రబ్బర్లు, షర్పనర్లు, స్కేళ్ళు అలాగే అంగన్వాడీ విద్యార్థులకు పలకలు, నోట్ బుక్స్ మొదలగు వస్తువులను బొబ్బ చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ బొబ్బ నవత రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా నవత రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో




చదువుతున్న పేద విద్యార్థులు ఆర్థికంగా ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో, పేద విద్యార్థుల సంక్షేమం కోసం వారు చదువుకోవాలనే ఆకాంక్షతో గత 13 సంవత్సరాలుగా విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్స్, రబ్బర్లు, షర్పనర్లు, స్కేళ్ళు, పలకలు మొదలు వస్తువులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చందర్ రావు, షైఫుల్లహ ఖాన్, గౌస్, పోచయ్య, అనంత రెడ్డి, శోభ దుబే, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో హెూటల్ యాజమాన్యాలు ప్లాస్టిక్ నివారణ చేయాలి: మున్సిపల్ చైర్మన్



జూలై 27 ప్రజాపాలన ప్రతినిధి బుధవారంనాడు విభజన ఉంటుందని స్పష్టం చేసింది పట్టణములోనీ అన్ని హెూటల్ లు వద్ద పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ హెూటల్ యజమానులకు పలు సూచనలు చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ మరియు కమీషనర్కలెక్టర్ ఆదేశాలమేరకు మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత జయకర్ మరియు కమీషనర్రమాదేవి హెూటల్యాజమాన్యలతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం లో కమీషనర్ మేడం మరియు చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రతి హెూటల్ నందు ప్లాస్టిక్ వాడకం ఆపివేయాలని లేనియెడల చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు, అలాగే హెూటల్లో పని చేసే ప్రతి ఒక్కరూ టైఫాయిడ్ టెస్ట్ చేసుకోవాలి, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ, హెూటల్ లో సర్వ్ చేసేవాళ్ళు చేతులకు గ్లౌజ్ లు వేసుకోవాలి అలాగే తల నుండి వెంట్రుకలు పడకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటూ ఉండాలని, ప్రతి హెూటల్ ఆవరణములో కనీసం రెండు మొక్కలు నాటాలని తెలపటం జరిగింది. పై సూచనలు అన్ని ప్రతి ఒక్క హెూటల్ యజమానులు చిన్న పెద్ద హెూటల్ లు మరియు తోపుడు బండ్లు యజమానులు పాటించాలని పాటించని వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపినారు. ఈ సమావేశంలో చైర్ పర్సన్, కమీషనర్, హెూటల్ యజమానులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వి.ఆర్.ఏ ల సమ్మెకు టీజేయస్ సంఘీభావం



ఇబ్రహీంపట్నం, జూలై 27 (ప్రజాపాలన ప్రతినిధి):గత మూడు రోజులుగా ఆర్డీవో కార్యాలయం ముందు, జాతీయ రహదారిపై నిరవధిక సమ్మె నిర్వహిస్తున్న విఆర్యేలకు తెలంగాణ జన సమితి నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా టీజేయస్ రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి కంతి మోహన్ రెడ్డి మాట్లాడుతూ విఆర్యేల న్యాయబద్ద డిమాండ్లు అయినా పే స్కెలు ప్రకటించడం, అర్హులైన వారికి ప్రమోషన్లు ఇవ్వడం , 50 ఏళ్ళు దాటిన వారందరి పిల్లలకు ఉద్యోగ బదిలీ చేయడం లాంటివి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని సుంకరుల జీవితాలే ఎంతో బాగున్నాయని, ప్రత్యేక రాష్ట్రం సాధించి కూడా విఆర్యేలకు ఎలాంటి సంతోషం లభించలేదని వాపోయారు. ఇచ్చిన హామీలు సైతం నెరవేర్చలేని కేసీఆర్ ముఖ్యమంత్రి గా ఉండటం తెలంగాణ ప్రజల దురదృష్టకారం అని విఆర్యేల డిమాండ్లు నెరవేరే వరకు తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో వారికి పూర్తి అండగా ఉండటమే కాకుండా అవసరం అయిన పక్షములో న్యాయపోరాటం సైతం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీజేయస్ నాయకులు చింతకుంట శంకర్, రెబ్బటి మల్లయ్య యాదవ్, పసునూరి శ్రీనివాస్, కంతి రమేష్, జిల్లాపెల్లి దిలీప్, వన్నెల శశి, కాట దశరథం, కొనమ్మ రాజిరెడ్డి, మైలరపు లక్ష్మణ్, విఆర్యే జిల్లా జేఏసీ నాయకులు ద్యాగల గంగారాం, సుంకం తిరుపతి, తుమ్మల నాగరాజు, పంగ రాజేశం, డివిజన్ జేఏసీ నాయకులు గోరుమంతుల సుధాకర్, పుర్రె వినోద్, గంగాధర్, రవి, సతీష్, కైలాష్, రాజేందర్, రాధకిషన్, రామరాజు, నరేష్ మరియు డివిజన్ లోని అన్ని గ్రామాల విఆర్యేలు పాల్గొన్నారు.

## విఆర్ఏల మూడవ రోజు సమ్మెకు మద్దతు తెలిపిన విఆర్వోలు




జన్నారం, జూలై 27, ప్రజాపాలన: మండల పరిధిలో బుధవారం జన్నారం తాహసిల్ధార్ కార్యాలయం ముందు తమ హక్కుల సాధన కోసం విఆర్ఏలు మూడవ రోజు చేపట్టుతున్న నిరావదిక సమ్మెకు మండల విఆర్వోలు మద్దతు ప్రకటించడం జరిగింది, ఈ సందర్భంగా విఆర్వోలు మాట్లాడుతూ విఆర్ఏలకు సిఎం కేసిఆర్ ఇచ్చిన హామీల అములుకై తలపెట్టిన నిరావదిక సమ్మెకు స్థానిక తాహసిల్ధార్ పరిదిలో సోమవారం ప్రారంభం అయినది, విఆర్ఏ లకు పే, స్కేల్, జివో అమలు చేసే వరకు నిరావదిక సమ్మె కొనసాగుతుందని విఆర్వోలు తెలిపారు, విఆర్ఏ లకు యాబైఐదు సంవత్సరము నిండిన వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని, అర్హత కలిగిన ప్రతి విఆర్ఏ కు ప్రమోషన్ ఇవ్వాలని ఈ సందర్భంగా తెలియజేసారు, ఈ కార్యాక్రమంలో మండల విఆర్ఏ అధ్యక్షుడు జగ్గిషెట్టు రాజశేఖర్, ఉపాధ్యక్షుడు దాసండ్ల రాజలింగు, ప్రధాన కార్యదర్శి కాసారపు శ్రీనివాస్, కోశాధికారి బోడ్డు రాజుకుమార్, ప్రచార కార్యదర్శులు గుమ్మెల శ్రీనివాస్, ముగ ప్రసాద్, మగ్గిడి దేవయ్య, విఆర్వోలు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి: కార్పొరేటర్ చేతన హరీష్



మేడిపల్లి, జూలై27 (ప్రజాపాలన ప్రతినిధి) : హబ్సిగూడ డివిజన్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని స్థానిక కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ పేర్కొన్నారు. ఈ మేరకు కార్పొరేటర్ జలమండలి, మున్సిపల్ అధికారులతో కలిసి డివిజన్లోని రాంరెడ్డి నగర్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం కోరకు పర్యటించారు. రాంరెడ్డి నగర్లో గల డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, అవుట్ లైట్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అవుట్ లైట్ పైపు లైనును రాంరెడ్డి నగర్ వీధి నంబర్ 8 దగ్గర నాల అవతల కలపాడానికి సాధ్యాసాధ్యాలు పరిశిలించాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు జిఎం జాన్ షరీఫ్, సిజిఎం సుజాత, ఎస్టిపి డీజీఎం రాజ్ కుమార్, జిహెచ్ఎమ్ సి ఈఈ నాగేందర్, డిఈ నాగమణి, ఏఈ కీర్తీ శ్రీ, వాటర్ వర్క్స్ ఏఈ రవీందర్, బిజెపి నాయకులు సంజయ్ పటేల్, ప్రధాన కార్యదర్శి చెల్లోజు ఎల్లాచారి, తదితరులు పాల్గొన్నారు.


## ఆర్థిక సహాయం అందజేత



జన్నారం, జూలై 27, ప్రజాపాలన: మండలంలోని పదవ తరగతి పూర్వ విద్యార్థులు 1991-92 కు చెందిన బృందం బుధవారం మంచిర్యాల జిల్లా జన్నారం మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన ఆనందం అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందగా అ కుటుంబమునకు పంద్దేనిమిది వేల ఐదువందల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆ బృందం మాట్లాడుతూ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు, ఎవరైనా దాతలు ఆదుకోవాలని అదేవిధంగా ప్రభుత్వ పరంగా సహాయం అందించాలని కోరినారు, ఈ కార్యాక్రమంలో పూర్వ విద్యార్థులు శ్రీనివాస్, శంకర్, శ్రీను లు, బాదిత కుంటుబ సభ్యులు, పాల్గొన్నారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..

## ఎలుగందులలో దినచర్య



**బిఎస్. రాములు**
**సామాజిక వేత్త**
**బిసి కమీషన్ మాజీ ఛైర్మన్**

***హాస్టల్లో సాయంత్రం:***

సాయంత్రం నాలుగున్నర ఐదింటికి వచ్చి సాయంత్రానికి మళ్లీ వంట మొదలుపెడతారు. ఉదయం పూట ఉదయం కోసం, మధ్యాహ్నం కోసం వంట చేస్తారు. సాయంత్రం ఐదింటికి మళ్లీ వేడివేడిగా వంటచేసి పెడతారు.

మధ్యాహ్నం రెండు తర్వాత కరీముద్దీన్ కిరాణాషాపుకు ఎదురుగా గద్దెమీద శంకరయ్యతో కొంచెంసేపు చెస్ ఆడుకుంటూ కూర్చున్నాను. అరగంట తర్వాత సైకిల్‌మీద ఇంటికి బయలుదేరాను. అప్పటికి పాణి నిద్రపోయినట్టున్నాడు. శ్యామల కూడా పాణిని జోకొడుతూ ఒరిగినట్టుంది. అలికిడికి లేచింది శ్యామల. అన్నం వడ్డించింది.

అన్నం తిని అలా కాసేపు మంచంలో ఒరిగాను. మూడింటికి లేచి మొకం కడుక్కొని తిరిగి స్కూళ్లవైపు నడిచాను.

సాయంత్రం నాలుగున్నరకు హాస్టల్‌కు చేరాను. విద్యార్థులందరూ బట్టలు ఉతుక్కోవడం, నోట్స్ రాసుకోవడం, పుస్తకాలు ముదేసుకోవడం చేస్తున్నారు. ఇంటి ఓనర్ పెద్దాయన బయట కూర్చున్నవాడల్లా ఇంటిలోకి వెళ్లాడు.

సాయంత్రం ఆరున్నరకు అన్నానికి బెల్లు కొట్టారు. లోకల్ పిల్లలు ఆ బెల్లు కోసమే ఎదురుచూస్తున్నారు. అందరికన్నా ముందు లైనుకట్టారు.

సాయంత్రం ఏడింటికి అన్నాలు తినడం పూర్తయిపోయింది. కాళీ గిన్నెలు కడిగేసి చేతులు తుడుచుకొని హాస్టల్ సిబ్బంది నిలబడ్డారు.

"మీరు వెళ్లండి! శంకర్! నువ్వు వాచ్‌మెన్‌వి ఇక్కడే పడుకోవాలి! రాత్రి పిల్లలకు ఎవరు లేకపోతే భయమవుతుంది. మూత్రానికి లేస్తుంటారు. బయట పురుగు బూసి ఉంటుంది. తప్పనిసరి ఇక్కడే పడుకో!" అంటూ కాస్త హెచ్చరికతో చెప్పాను.

వాచ్‌మెన్ మంచిది సార్ అంటూనే రాత్రి తొమ్మిది, తొమ్మిదిన్నర దాటిన తర్వాత ఇంటికి వెళ్లిపోతుంటాడు. దానివల్ల విద్యార్థుల క్రమశిక్షణకు గండి పడుతుంది. ఒకరినొకరు రాత్రి కొట్టుకుంటారు. ఒకరి పెట్టెలో ఒకరు దొంగతనాలు చేస్తుంటారు. ఇంకా బయటకు వెళ్లే ప్రయత్నం చేస్తుంటారు. అందుకని తప్పకుండా వాచ్‌మెన్ పడుకోవాలని చెప్పాను.

"సరే సార్!" అంటూ తల ఊపాడు శంకర్. కానీ ఆయన మనసులో గుర్రుగా ఉన్నట్టు తెలుస్తూనేఉంది.

రాత్రి తొమ్మిదిదాకా హాస్టల్లోనే ఉన్నాను. హాస్టల్ బీరువాలోని పుస్తకాలు తీసి ఆఫీసు రూమ్ బయట కుర్చీ వేయించుకొని చదువుకుంటూ కూర్చున్నాను.

***ఎండ్లూరి చిన్నయ్యగారి అంబేద్కర్ జీవిత చరిత్ర:***

హాస్టల్ బీరువాలోని అనేక పుస్తకాల్లో ఎండ్లూరి చిన్నయ్య రాసిన అంబేద్కర్ జీవిత చరిత్ర. అంబేద్కర్ రాసిన పుస్తకం తెలుగు అనువాదం 'కుల నిర్మూలన', బోయి భీమన్నగారి ధర్మం కోసం పోరాటం' తదితర పుస్తకాలు బాగా ఆకర్షించాయి.

నేను పుస్తకం చదువుకుంటుంటే వాచ్‌మెన్‌కు చెప్పి లోకల్ పిల్లలు ఎప్పుడు ఇంటికి వెళ్లారో నేను గమనించనేలేదు.

రాత్రి తొమ్మిది అవుతున్నది. విద్యార్థులు నిద్రతో జోగుతున్నారు. నేనున్నానని పుస్తకాలు చదువుతున్నట్టు నటిస్తున్నారు.

పుస్తకం మూసి ఆఫీసు టేబుల్‌పై పెట్టాను. కుర్చీ ఆఫీసు రూములో పెట్టి గదికి తాళం వేసి, తాళం చెవులు చేతికి ఇచ్చాడు వాచ్‌మెన్ శంకర్.

అలా తొమ్మిది దాటిన తర్వాత ఇంటికి బయలుదేరాను.

అప్పటికి పాణి నిద్రపోయాడు. శ్యామల కూడా కునుకు తీసినట్టుంది.

"హాస్టల్ల గింతసేపు ఏం చేస్తున్నవ్?" కాస్త కోపంగా అడిగింది శ్యామల.

"శ్రీరాములూ! గింత రాత్రిదాకా హాస్టల్ల ఉంటే ఎట్లా? పసిపిల్లగాడు పాణి నీకోసం చూసి చూసి ఏడ్చి పన్నడు. పిలగాండ్లు అన్నం తిన్నంక వెంటనే రావాలె. గింత రాత్రి దాకా హాస్టల్ల ఉంటే ఎట్ల?" అంటూ ఆత్మీయంగా హెచ్చరించింది ఇంటి ఓనర్ గాలి పాపమ్మ.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

# దాతల సహకారం అభినందనీయం: జిల్లా పరిషత్ ఛైర్మన్ లింగాల కమలరాజు




మధిర జూలై రూరల్ 27 ప్రజా పాలన ప్రతినిధి మండలం పరిధిలో బుధవారం నాడు యుపిఎస్ ఖమ్మంపాడు విద్యార్థులకు 150 మందికి మువ్వా. కోటేశ్వరరావు, పారుపల్లి వెంకటేశ్వరరావు సౌజన్యం తో 30,000 రూ విలువచేసేనోట్బుక్స్, సామినేని. సాంబశివరావు సౌజన్యం తో 35,000 రూ విలువచేసే స్కూల్ బ్యాగ్స్ జడ్పీ ఛైర్మన్ కమలరాజు చేతుల మీద అందజేతమండలం లోని లిప్రాథమికోన్నత పాఠశాల ఖమ్మంపాడులి విద్యార్థులకు ఈ రోజు పాఠశాల ఆవరణలో దాతల సహకారం తో బ్యాగులు,నోట్ బుక్స్ ను కార్యక్రమ లిముఖ్య అతిధి లింగాల.కమలరాజులి చేతుల మీద అందజేయడం జరిగింది.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.కె. నాగులు మీరా అధ్యక్షత న జరిగిన కార్యక్రమం లో కమలరాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల లో చదువుతున్న పేద విద్యార్థులకు లి65,000 రూ విలువ చేసే నోట్ బుక్స్,బ్యాగులులి ఉచితంగా అందించడానికి ముందుకొచ్చిన దాతలు లిమువ్వ.కోటేశ్వరరావు, పారుపల్లి.వెంకటేశ్వరవు,సామినేని సాంబశివరావు గార్లకు అభినందనలు తెలియజేస్తున్నానని, భవిష్యత్ లో పాఠశాలకు మరింతగా చేయూతను అందించాలని పేర్కొన్నారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం కృషితో 150 మందికి పైగా విద్యార్థులతో పాఠశాల నడవడం హర్షించదగిన పరిణామమని ,మన ఊరు మన బడి లో సెలెక్ట్ అయినందున ప్రభుత్వం నుండి వొచ్చే నిధులను సాధ్యమైనంత తొందరగా రావడానికి కృషిచేస్తానని తెలిపారు. ఛైర్మన్,అతిధుల చేతిమీదగా దాతలను శాలువలతో సత్కరించారు.కార్యక్రమం లో మధిర ఎంపీపీ మొండెం.లలిత , మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిత్తారు.నాగేశ్వర రావు, డిసిసి బి వైస్ ఛైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు ,గ్రామసర్పంచ్. దొండపాటి.రుక్మిణమ్మ,. ఎంపీటీసీ సురేష్ , టిఆర్ఎస్ మండల నాయకులు బొగ్గుల.భాస్కర రెడ్డి,నాయకులు ఉమా మహేశ్వం రెడ్డి పిడికిటి. సాంబశివరావు,దిరిశాల. రాము, దాతలుమువ్వా. కోటేశ్వరరావు, సామినేని, సాంబశివరావు, పారుపల్లి. వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి,మదార్,బ్రహ్మారెడ్డి, శ్రీనివాసరావు, సునీత,జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి శుభ్రతప్రజలందరి ఆరోగ్యం: డాక్టర్ వెంకటేష్



మధిర రూరల్ జూలై 27 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో బుధవారం నాడుమల్లవరం గ్రామపంచాయతీ నందు సర్పంచ్ మందడపు ఉపేంద్రరావు ఆధ్వర్యంలో మాటూరుపేట పిఎస్సి వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ వైద్య శిబిరము ఏర్పాటు చేసి నారు. శిబిరం నందు ప్రతి ఒక్కరికి షుగర్, బీపీ పరీక్షలు చేసి తగిన మందులను ఇవ్వటం జరిగినది అలానే సీజనల్ జ్వరంతో బాధపడుతున్న వారికి కూడా రక్త పరీక్షలు, తగిన జాగ్రత్తలు సీజనల్ వ్యాధులపై ఆరోగ్య అవగాహన డివాటరింగ్ పై ఆరోగ్య అవగాహన గర్భిణీ స్త్రీలకు పరీక్షలు నిర్వహించి నార్మల్ కాన్పు కొరకు తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు సకాలంలో హాస్పటల్కి తీసుకొని వెళ్లే జాగ్రత్తలపై ఆరోగ్య అవగాహన కల్పించడం జరిగినది ఈ సందర్భంగా వైద్యాధికారి గారు మాట్లాడుతూ ప్రజలంతా పరిశుభ్రత పాటిస్తూ కాచి చల్లార్చిన నీరు తాగుతూ వర్షపు నీటిని ఎప్పటికప్పుడు డివాటరింగ్ చేయవలెనని తద్వారా దోమలను డెంగు జ్వరాలు నివారించవచ్చని తెలియపరిచారు. ఈ శిబిరం నందు ఆరోగ్య పర్యవేక్షణ అధికారులు భాస్కరరావు, శరత్ బాబు ,సుభాషిని, మరియరాణి లక్ష్మీనారాయణ మహిళా ఆరోగ్య కార్యకర్త సుజాత, ఆశా కార్యకర్తలు నాగమణి ,ఝాన్సీ, సుజాత , గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు అనంతరం.వంట వారికి టైఫాయిడ్ పరీక్షలు కలెక్టర్ ఆదేశం ప్రకారం ఈరోజు మాటూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ ఆధ్వర్యంలో పీహెచ్సీ నందు ఈరోజు ప్రభుత్వ హాస్టల్స్ పాఠశాలలు అంగన్వాడీ ఆయాలు కు ఈరోజు టైఫాయిడ్ వైడాల్టెస్టుకు శాంపిల్స్ తీసుకోవడం జరిగినది... ముఖ్యంగా టైఫాయిడ్ జ్వరము అపరిశుభ్రమైన ఆహార పదార్థాలు, తాగునీటి కలుషితం ద్వారా టైఫాయిడ్ జ్వరం వచ్చే అవకాశం ఉంది.. కావున ఇంటిలోని వేడివేడి ఆహార పదార్థాలు భుజించుట, కాచి చల్లార్చిన నీళ్లు తాగుట, వీధుల వెంబటి ఆహార పదార్థాలు తినకుండా ఉండటం వల్ల టైఫాయిడ్ ని మనం నివారించవచ్చని వైద్యాధికారి గారు తెలియపరిచారు... ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షణ అధికారులు భాస్కర్ రావు, శరత్ బాబు, సుభాషిని,మరియా రాణి ల్యాబ్ టెక్నీషియన్ పుతీలి భాయ్, స్టాఫ్ నర్స్ మార్తమ్మ ,శిరోమణి పాల్గొని వంట వారికి ఆరోగ్య అవగాహన కల్పించినారు..

# వాగులో గల్లంతైన భార్యభర్తల మృతదేహాలు లభ్యం




తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి: బషీరాబాద్ మండలం లోని మంతటి గ్రామానికి చెందిన భార్యాభర్తలిద్దరూ కూరగాయలు అమ్ముకునే తిరిగివస్తుండగా నదిలో కొట్టుకు కొట్టుకుపోయి మృతదేహాలు తేలాయి. వారు కూరగాయలు సాగు జీవిస్తున్నారు .అయితే సమోదు కూరగాయలు అమ్ముకొని తిరిగి సోమవారం వస్తుండగా ఉన్నది వాగులో కొట్టుకుపోయారు. కర్ణాటక ప్రాంతంలో చిత్తూరు గ్రామంలో కొత్తూరు గ్రామంలో శవాలు తేలాయి. సంఘటన స్థానికులను ఆశ్చర్యానికి గురి చేసింది భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఏదో అవుతుందని అందరూ ఎదురుచూస్తున్న సందర్భంలో తేలాయి మృతదేహాలు తేలాయి. భారీ వర్షాలతో కాగ్నానది పొంగిపొర్లుతోంది. ప్రభుత్వ యంత్రాంగం అందరూ అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. అప్పటికీ ఫలితం లేకపోయింది రెండు గదిలో ఇద్దరు కొట్టుకుపోయారు.

# వీఆర్ఏ సంఘం నిరాహార దీక్ష..



నవాబు పేట్,ప్రజాపాలన ప్రతినిధి: వీఆర్ఏల సంఘం అధ్యక్షులు సత్తయ్య.ఉపాధ్యక్షులు రమేష్ .యాదయ్య గత మూడు నెలల నుండి జీతాలు ఇవ్వడం లేదని సమ్మె చేయడం జరిగింది గత మూడు రోజుల నుండి సమ్మె కొనసాగుతుంది సాగుతుంది. కెసిఆర్. వీఆర్ఏలకు. వారికి ఇచ్చిన మాటను హామీలను నెరవేర్చమని అధ్యక్షులు . సత్తయ్య డిమాండ్ చేయడం వీఆర్ఏలకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తానని 50 ఏళ్ల వయసు పడినవారికి వారసతపరంగా జాబ్ ఇస్తానని హామీలను నెరవేర్చమని కోరుతున్న నవపేట్ మండల్ వీఆర్ఏ వీఆర్ఏల సంఘం అధ్యక్షులు. సత్తయ్య. తెలపడం జరిగింది. కార్యక్రమంలో ఇచ్చిన హామీలను నెరవేర్చమని డిమాండ్ చేశారు..మహిళా వీఆర్ఏలు కూడా పాల్గొన్నారు

# పార్స్ ఏ.పీ స్టేట్ యువజన విభాగము(గుంటూరు ఈస్ట్)కు ప్రెసిడెంట్ గా చింతగుంట్ల రమేష్ నియామకం



గుంటూరు, ప్రజాపాలన ప్రతినిధి: పార్స్ ఏ.పీ స్టేట్ యువజన విభాగము(గుంటూరు ఈస్ట్) కు ప్రెసిడెంట్ గా చింతగుంట్ల రమేష్ నియామకం జులై 27 ప్రజాపాలన ప్రతినిధి : పూలే అంబేడ్కర్ రాజ్యాధికారి సమితి పార్స్ ఏ.పీ స్టేట్ యువజన విభాగము కు ప్రెసిడెంట్ గా చింతగుంట్ల రమేష్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్స్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ కోఆర్డినేటర్ కటికల రవి కుమార్ , చింతగుంట్ల రమేష్ ని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వీరు గుంటూరు పరిధిలొ రాజకీయ అవగాహన ఉన్న ముఖ్య నాయకులతో కమిటీలను నియమించడంతో పాటు బహుజన వాదాన్ని బలపరిచే వివిధ రంగాలలో పని చేస్తున్న వారిని పార్స్ అనుబంధ సంఘాలుగా వీరి పరిధిలో నియమించి, రెండు విభాగాల మధ్య సమన్వయ పరిచి వారందరి సహకారంతో బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. చింతగుంట్ల రమేష్ నియామకం పట్ల పలువురు బహుజనులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేసారు.

# ఘనంగా పోరండ్ల బీరప్ప మహంకాళమ్మ ఆషాడం మాస బోనం మహోత్సవం



కరీంనగర్ జూలై 26 ప్రజాపాలన : కరీంనగర్ లోని రేకుర్తి శివారులోని పోరండ్ల బీరప్ప మాంకాలమ్మ దేవాలయంలో పస్క బీరయ్య ఆషాడమాస బోనం ఉత్సవాలు ఏనుగుల వంశస్థులు మంగళవారం ఘనంగా నిర్వహించారు.బోనాల ఉత్సవంలో భాగంగా విద్యానగర్ నుండి రేకుర్తి వరకు బోనాలతో ఏను గుల వంశస్థులు తరలివెల్లి దేవాలయంలో బోనాలు సమర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 38వ డివిజన్ కార్పొరేటర్ కచ్చు రవి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి, బీరప్ప ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ఈ సందర్భంగా ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఏనుగుల వెంకటి, ఎనుగుల లచ్చయ్య, ఏనుగుల ఐలయ్య, ఏనుగుల రాజు,ఏనుగుల వంశస్థులు మరియు కుటుంబ సభ్యులు, పిల్లలు, మహిళలు ,బిర్ల కళాకారులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులకు పంట బీమా పథకాన్ని వర్తింపచేయాలి

**నష్టమైన పత్తి పొలాలను పరిశీలించిన సిపిఐ బృందం**



బోనకల్ ,జూలై 27 ప్రజా పాలన ప్రతినిధి: అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు ప్రధానమంత్రి పసల యోజన బీమా పథకాన్ని వర్తింపజేసి నష్టపరిహారాన్ని చెల్లించాలని సిపిఐ మండల సమితి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. మోటమర్రి గ్రామంలో అకాల వర్షాలకు నష్టమైన పత్తి పొలాలను సిపిఐ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు మాట్లాడుతూ మండలంలో దాదాపు 5 వేల ఎకరాలు అకాల వర్షాలకు నష్టపోయాయని ముఖ్యంగా వైరా నది పరివాహక ప్రాంతమైన రాపల్లి, బ్రాహ్మణపల్లి, కలకోట, రాయన్నపేట, మోటమర్రి గ్రామాలలోని రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షం కారణంగా మెట్ట రైతులు తీవ్రంగా నష్టపోయారని,మొక్క దశలో ఉన్న పత్తి నీటి శిక్ష పడి చనిపోతే ఆ రైతు మరల పెట్టుబడి పెట్టి మొదటి నుండి పనిచేసుకోవాలన్నారు. ఈ రకంగా ఒక్కొక్క రైతు ఎకరానికి 20 నుండి 25 వేల రూపాయల నష్టాన్ని చవిచూస్తున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. కనుక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు ప్రధానమంత్రి పసల్ బీమా యోజన పథకాన్ని వర్తింపజేస్తూ నష్టపరిహారాన్ని అందించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మోటమర్రి గ్రామ శాఖ కార్యదర్శి బుర్రి నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి మరీదు మల్లయ్య,మోటమర్రి డైరెక్టర్ మరీదు శ్రీను, రైతులు అంగిరిక మల్లయ్య, పిక్కిలి సత్యనారాయణ, పిక్కిలి బాబు, పిక్కిలి శ్రీను, గౌరరాజు వెంకటేశ్వర్లు,గౌరరాజు వెంకయ్య, గౌరరాజు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం గాంధీ చౌక్ వద్ద సత్యాగ్రహ దీక్షలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల నాగేశ్వరరావు..



ఖమ్మం జూలై 27 ప్రజాపాలన ప్రతినిధి : అధ్యక్షురాలు సోనియాగాంధీ గారి మీద ఈ.డి ద్వారా దాడులు చేయడాన్ని కేంద్ర ప్రభుత్వ కుట్రలను నిరసిస్తూ, బీజేపీ ధమన నీతికి వ్యతిరేకంగా తెలంగాణ పిసిసి ఆదేశాల మేరకు ఖమ్మం గాంధీ చౌక్ వద్ద నిర్వహించిన సత్యాగ్రహ దీక్ష లో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల నాగేశ్వరరావు, తో పాటు పాల్గొన్న నాయకులు పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, తిరుమలాయపాలెం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నం రాజశేఖర్ ఆదేశాలతో ఈ కార్యక్రమంలో ఎన్ యస్ యు ఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు జి.మోహన్ పాల్గొన్నారు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# సినిమా మసాలా

## స్టార్స్ సినిమాలపై బంద్ ఎఫెక్ట్..!



టాలీవుడ్ లో షూటింగ్ లు బంద్ కానున్నాయంటూ గత కొన్ని రోజులుగా తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి యాక్టీవ్ ప్రొడ్యూసర్స్ గిల్డ్ వరుస లీకులు వదిలిన విషయం తెలిసిందే. అయితే గిల్డ్ ఆగస్టు 1 నుంచి ప్రస్తుతం నిర్మాతలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలం ఓ కొలిక్కి వచ్చే వరకు షూటింగ్ లు బంద్ చేయాలని నిర్ణయించుకుంది. అయితే నిర్మాతల మండలి మాత్రం అది తమ ఉద్దేశ్యం కాదని షూటింగ్ ల బంద్ కు తాము వ్యతిరేకమని వాదిస్తూ వస్తోంది. ఈ నేపథ్యంలో మొత్తానికి మంగళవారం యాక్టీవ్ ప్రొడ్యూసర్స్ గిల్డ్ మాత్రం తాము షూటింగ్ లు బంగ్ చేయడానికే నిర్ణయించుకున్నామని ప్రకటించి షాకిచ్చింది. ఖర్చులకు కాబడికి పొంతన కుదరడం లేదని రాబడి కంటే ఖర్చులే ఈ మధ్య కాలంలో అధికమయ్యాయని కరోనా తరువాత పరిస్థితులు పూర్తిగా అదుపు తప్పాయని ఆ కారణంగానే తాము ఆగస్టు 1 నుంచి నిరవధికంగా షూటింగ్ లని నిలిపి వేయాలని నిర్ణయించుకున్నామని ప్రకటించింది. ఇక ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ మాత్రం సినిమాల ఓటీటీ రిలీజ్ లపై కఠిన నిర్ణయాలని ప్రకటించింది. భారీ బడ్జెట్ సినిమాలన్నీ ఓటీటీలో 10 వారాల తరువాతే స్ట్రీమింగ్ చేసుకోవాలని తేల్చేసింది. మినిమమ్ బడ్జెట్ సినిమాలు నాలుగు వారాల తరువాతే ఓటీటీకి ఇవ్వాలని నిర్ణయించింది. ఇదిలా వుంటే తాజా సమస్యలు పరిష్కారం అయ్యే వరకు ఆగస్టు 1 నుంచి సినిమాలు షూటింగ్ లని నిలిపి వేస్తున్నామంటూ ప్రకటించడం ఇప్పుడు పెద్ద చిత్రాలకు ఇబ్బంది కరంగా మారింది. మెగాస్టార్ చిరంజీవి నుంచి సూపర్ స్టార్ మహేష్ బాబు వరకు ప్రతీ స్టార్ హీరో మూవీ తాజా గిల్డ్ నిర్ణయంతో తీవ్ర ఇబ్బందుల్ని ఎదుర్కోబోతోంది. ఇప్పటికే సెట్స్ పై వున్న మెగాస్టార్ చిరంజీవి మూడు సినిమాలు తాజా బంద్ కారణంగా తీవ్ర ఇబ్బందిని ఎదుర్కొఓబోతున్నాయి. అంతే కాకుండా పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హరి హర వీరమల్లు శంకర్ - రామ్ చరణ్ ల %=జ%15 వంశీ పైడిపల్లి - విజయ్ ల వారసుడు అఖిల్ ఏజెంట్ బాలకృష్ణ 107 ప్రాజెక్ట్ త్వరలో సెట్స్ పైకి రానున్న త్రివిక్రమ్ - మహేష్ బాబు మూవీ కొరటాల శివ - ఎన్టీఆర్ ల ప్రాజెక్ట్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ - సుకుమార్ ల పుష్ప 2 నేచురల్ స్టార్ నాని దసరా.. నాగచైతన్య - వెంకట్ ప్రభు బైలింగ్వల్ మూవీ ఎఫెక్ట్ కానున్నాయి. మరీ ముఖ్యంగా మెగాస్టార్ గాడ్ ఫాదర్‌కు తీవ్ర ఇబ్బందులు తప్పవని తెలుస్తోంది. కారణం ఇందులో బాలీవుడ్ హీరో సల్మాన్ ఖాన్ కీలక పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే. అంతే కాకుండా నయనతార కూడా ఇందులో నటిస్తోంది. ఈ ఇద్దరిలో సల్మాన్ ఖాన్ కు సంబంధించిన కీలక ఘట్టాలు చిత్రీకరించాల్సి వుందట. వీటిని ముంబైలో షూట్ చేయాలని ప్లాన్ చేశారు. మన సినిమాల షూటింగ్ లు అవుట్ డోర్ లోనూ చేయకూడదని గిల్డ్ అడ్డు చెబితే మాత్రం గాడ్ ఫాదర్ కు భారీ షాక్ తగిలే అవకాశం వుందని తెలుస్తోంది. కారణం సల్మాన్ ఖాన్ ఇచ్చి డేట్స్ పూర్తయితే మళ్లీ డేట్స్ ఇవ్వడం కుదరడం కష్టం. ఇదే ఈ మూవీకి పెద్ద ఇబ్బందిగా మారే అవకాశం వుందని చెబుతున్నారు. ఇదిలా వుంటే సల్మాన్ ఖాన్ నటిస్తున్న కభీ ఈద్ కభీ దివాళీ షూటింగ్ కూడా రామోజీ ఫిల్మ్ సిటీలోనే జరుగుతోంది. ఇందులో విక్టరీ వెంకటేష్ కీలక పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ కూడా ఎఫెక్ట్ కానుందని తెలుస్తోంది. ఇది బాలీవుడ్ మూవీ నిర్మాత బాలీవుడ్ వ్యక్తి అయినా వర్క్ చేసే వర్కర్స్ ఇక్కడి వారు కావడంతో అది సినిమా షూటింగ్ పై ప్రభావం చూపించే అవకాశం వుందని అంటున్నారు. మరి దీన్ని సల్మాన్ టీమ్ ఎలా అధిగమిస్తుందో చూడాలి. ఆచార్య సెట్ లో దీనిక సంబంధించిన కీలక సన్నివేశాలని ప్రస్తుతం చిత్రీకరిస్తున్నారట.

## లారెన్స్ కోసం ఏకంగా అంత మందిని దించేస్తున్నారా?




సూపర్ స్టార్ రజనీకాంత్ హీరోగా నటించిన హారర్ కామెడీ థ్రిల్లర్ చంద్రముఖి. పి. వాసు దర్శకత్వం వహించారు. జ్యోతిక నయనతార కీలక పాత్రల్లో నటించిన ఈ మూవీ 2005లో విడుదలై సంచలన విజయాన్ని సొంతం చేసుకుంది. శివాజీ ప్రొడక్షన్స్ బ్యానర్ పై ప్రముఖ నటుడు ప్రభు ఆయన సోదరుడు రామ్ కుమార్ గణేష్ సంయుక్తంగా ఈ మూవీని నిర్మించారు. వరుస ఫ్లాపుల్లో వున్న సూపర్ స్టార్ కు ఈ సినిమా గ్రాండ్ కమ్ బ్యాక్ ఫిల్మ్ గా నిలిచింది. ఇన్నేళ్ల తరువాత ఈ మూవీకి సీక్వెల్ ని చేస్తున్నారు. లైకా ప్రొడక్షన్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ మూవీకి పి. వాసు దర్శకత్వం వహిస్తుండగా రాఘవ లారెన్స్ హీరోగా నటిస్తున్నారు. ఇటీవలే అధికారికంగా ప్రకటించిన ఈ ప్రాజెక్ట్ ని జూలై 15న నిరాడంబరంగా ప్రారంభించారు. ప్రస్తుతం ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ జూలై 15 నుంచి మైసూర్ లో జరుగుతోంది. చంధ్రముఖిలో బసవయ్యగా నటించిన నవ్వులు పూయించిన వడివేలు సీక్వెల్ లోనూ కీలక పాత్రలో కనిపించబోతున్నారు. మైసూర్ లో ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానున్న నేపథ్యంలో సూపర్ స్టార్ రజనీకాంత్ని ఆయన నివాసంలో ప్రత్యేకంగా కలుసుకున్న రాఘవలారెన్స్ మోకాళ్లపై నిలబడి రజనీ పాదాలకు నమస్కరించి ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు. ఇందుకు సంబంధించిన ఫొటోలని సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్న విషయం తెలిసిందే. ఇదిలా వుంటే ఈ మూవీకి సంబంధించిన ఆసక్తికరమైన వార్త ఒకటి తాజాగా బయటికి వచ్చింది. రాఘవ లారెన్స్ హీరోగా నటిస్తున్న ఈ మూవీలో ఇంతకీ చంద్రముఖి ఎవరన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఈ నేపథ్యంలో ఇందులో ఏకంగా ఐదుగురు హీరోయిన్ లు నటించనున్నారంటూ ఓ వార్త బయటికి వచ్చింది. చంద్రముఖిలోనూ జ్యోతిక నయనతార కాకుండా మాళవిక సువర్ణ మాథ్యూ వంటి వాళ్లు నటించారు. అయితే చంద్రముఖి 2లో మాత్రం మొత్తం ఐదుగురు పాపులర్ హీరోయిన్ లు నటించనున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. లక్ష్మీ మీనన్ ఓ హీరోయిన్ గా నటించనుండగా మహిమ నంబియార్ మంజిమ మోహన్ సృష్టి దాంగే సుభీక్ష కృష్ణన్ లు ఇందులో హీరోయిన్ లుగా నటించనున్నారని తెలుస్తోంది. వీరంతా ఇప్పటికే మైసూర్ లో జరుగుతున్న షూటింగ్ లో పాల్గొంటున్నారని తెలిసింది. ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్న ఈ సినిమాకు ఆర్.డి. రాజశేఖర్ ఛాయాగ్రహణం ప్రొడక్షన్ డిజైనర్ గా పద్మశ్రీ తోట తరణి వర్క్ చేస్తున్నారు.

## అలా చూడటం చాలా తప్పంటున్న సంయుక్త మీనన్!



గ్లామర్ షో అంటే.. చిట్టి పొట్టి దుస్తులను ధరించడమే అని నమ్మేవారు ఎందరో ఉన్నారు. కానీ గ్లామర్ ను డ్రెస్ తో కనెక్ట్ చేసి చూడటం చాలా తప్పంటోంది సంయుక్త మీనన్. మలయాళంకు చెందిన ఈ ముద్దుగుమ్మ.. 2016 లో 'పాప్ కార్న్' అనే మూవీతో సినీ కెరీర్ ను ప్రారంభించింది. ఆ తర్వాత మలయాళంలో వరుస సినిమాలు చేస్తూ తక్కువ సమయంలోనే మంచి గుర్తింపు సంపాదించుకున్న ఈ బ్యూటీ.. 'భీమ్లా నాయక్'తో టాలీవుడ్ లోకి అడుగు పెట్టింది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ రానా దగ్గుబాటి ప్రధాన పాత్రల్లో సాగర్ కె. చంద్ర ఈ చిత్రాన్ని తెరకెక్కించాడు. ఇందులో రానా భార్య పాత్రను పోషించిన సంయుక్త.. తనదైన నటనతో మంచి మార్కులు వేయించుకుంది. ఇక త్వరలోనే ఈ అమ్మడు 'బింబిసార'తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధం అవుతోంది. ఇందులో నందమూరి కళ్యాణ్ రామ్ హీరోగా నటిస్తే.. మల్లిడి వశిష్ట దర్శకత్వం వహించాడు. ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్పై హరికృష్ణ నిర్మించిన ఈ సినిమాలో కేథరిన్ థ్రెసా సంయుక్త మీనన్ హీరోయిన్లుగా నటించారు. మగధ రాజ్యాధిపతి అయిన బింబిసారుడు జీవితం ఆధారంగా ఈ మూవీని రూపొందించారు. ఇందులో కళ్యాణ్ రామ్ ద్విపాత్రాభినయం చేశాడు. భారీ అంచనాలు ఉన్న ఈ చిత్రం ఆగస్టు 5న అట్టహాసంగా విడుదల కాబోతోంది. రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో.. ఓవైపు వరుస అప్డేట్స్ మరోవైపు ప్రచార కార్యక్రమాలతో మేకర్స్ సినిమాపై మంచి బజ్ ను క్రియేట్ చేస్తున్నారు. ఇందులో భాగంగానే సంయుక్త మీనన్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొంది. ఈ సందర్భంగా ఆమె వృత్తిపరమైన విషయాలే కాకుండా వ్యక్తిగత విషయాలను సైతం షేర్ చేసుకుంది.

## మరో తెలుగమ్మాయి తమిళ ఎంట్రీకి రెడీ



తెలుగు ప్రేక్షకులకు యూట్యూబ్ ద్వారా పరిచయం అయిన ఛాందిని చౌదరి టాలీవుడ్ లో మెల్ల మెల్లగా హీరోయిన్ గా మంచి గుర్తింపును దక్కించుకుంటుంది. ఈమె నటించిన కలర్ ఫోటో సినిమాకు జాతీయ అవార్డు రావడంతో ఒక్కసారిగా ఈ అమ్మడి స్థాయి మరింతగా పెరిగినట్లు అయ్యింది. తెలుగు అమ్మాయి అవ్వడం వల్ల తెలుగు లో స్టార్ హీరోలకు జోడీగా నటించే అవకాశాలు రాకపోవచ్చు. టాలీవుడ్ లో తెలుగు అమ్మాయిలు స్టార్ హీరోయిన్స్ అయిన దాఖలాలు లేవు. ఛాందిని చౌదరి కూడా ఇక్కడ స్టార్ అవుతాననే నమ్మకంతో లేనట్లుగా ఉంది. అందుకే వచ్చిన చిన్న చిన్న ఆఫర్లను మరియు వెబ్ సిరీస్ లను చేస్తూ ఉంది. తాజాగా ఈ అమ్మడికి కోలీవుడ్ లో ఆఫర్ దక్కింది. కోలీవుడ్ లో నటించబోతున్నట్లుగా స్వయంగా ఛాందిని చౌదరి అధికారికంగా ప్రకటించింది. ఛాందిని చౌదరి హీరోయిన్ గా కాకుండా మెయిన్ లీడ్ అన్నట్లుగా తమిళ సినిమా ఉండబోతున్నట్లుగా తెలుస్తోంది. గతంలో తెలుగు అమ్మాయి అంజలి తో పాటు మరి కొందరు కూడా తమిళ సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టి మంచి విజయాలను దక్కించుకున్నారు. అక్కడ స్టార్ హీరోయిన్ గా కూడా గుర్తింపు దక్కించుకున్న దాఖలాలు ఉన్నాయి. అలాంటి కోలీవుడ్ లో ఛాందిని చౌదరి నటిగా ఎంట్రీ ఇవ్వబోతున్న నేపథ్యంలో ఖచ్చితంగా అక్కడ ఈమె కు మంచి గుర్తింపు దక్కడం ఖాయం అంటున్నారు. తమిళ ప్రేక్షకులు ప్రతిభ ఆధారంగా ఆదరిస్తారు.. ఇండస్ట్రీ కూడా మంచి నటనతో ఆకట్టుకుంటే వరుసగా ఆఫర్లు ఇస్తూ ఉంటారు. అందుకే కోలీవుడ్ లో ఈ అమ్మడు టాప్ స్టార్ గా నిలుస్తుందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. యూట్యూబ్ ద్వారా ఎంతో మంది అమ్మాయిలు ఇండస్ట్రీకి పరిచయం అయ్యారు కానీ ఛాందిని చౌదరి మాత్రమే ఎక్కువ కాలంగా సినిమాల్లో కొనసాగుతూ వస్తుంది. హీరోయిన్ గా ఈ అమ్మడు ముందు ముందు తెలుగు లో మరిన్ని సూపర్ హిట్స్ ను అందుకుంటుందేమో చూడాలి.

## ఎన్టీఆర్ పై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసిన కళ్యాణ్ రామ్!



నందమూరి కళ్యాణ్ రామ్ తన ప్రతిష్టాత్మక చిత్రం బింబిసారతో వచ్చే నెలలో విడుదలకు సిద్ధంగా ఉన్నాడు. కళ్యాణ్ రామ్ ఇంటర్వ్యూలతో బిజీగా ఉండడంతో ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి. ఎన్టీఆర్‌తో తనకున్న అనుబంధం గురించి అడిగినప్పుడు, ఏదైనా ప్రాజెక్ట్‌కు సైన్ చేసే ముందు, తాను ఎన్టీఆర్ తో ప్రతిదీ చర్చిస్తానని కళ్యాణ్ రామ్ చెప్పాడు. అతను నా బౌన్సింగ్ బోర్డు మరియు నిజాయితీగా తన అభిప్రాయాన్ని ఇస్తాడు అని కళ్యాణ్ రామ్ చెప్పారు. బింబిసారానికి కూడా ఎన్టీఆర్ తన పూర్తి మద్దతునిచ్చాడని మరియు ప్రాజెక్ట్ ప్రారంభించిన మొదటి రోజు నుండి సహాయం చేస్తున్నాడని తెలిపారు. ఈ సినిమా ఫాంటసీ థ్రిల్లర్ గా తెరకెక్కిన సంగతి అందరికీ తెలిసిందే. విశేషమేమిటంటే ఈ వారంలో జరగనున్న బింబిసార ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు ఎన్టీఆర్ ముఖ్య అతిథిగా రానున్నారు.

## సందీప్ రెడ్డి "యానిమల్" పై ఇంట్రెస్టింగ్ గాసిప్!




సూపర్ టాలెంటెడ్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా ఇప్పుడు యానిమల్ అనే సినిమా చేస్తున్నాడు. రణబీర్ కపూర్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం సెట్స్‌పై ఉంది. ఈ చిత్రం గ్యాంగ్‌స్టర్ డ్రామా అని మనందరికీ తెలుసు మరియు ఇప్పుడు ఈ చిత్రం హాలీవుడ్ చిత్రం గాడ్‌ఫాదర్‌కి సందీప్ స్వంత వెర్షన్ అని వార్తలు వస్తున్నాయి. ఈ చిత్రం నుండి లీకైన ఫోటోలు కూడా కూడా అదే తరహాలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రంలో అనిల్ కపూర్, రణబీర్ మరియు సురేష్ ఒబెరాయ్ ఉన్నారు మరియు గ్యాంగ్‌స్టర్ సెటప్ స్పష్టంగా చూపబడింది. సందీప్ వంగా, టి సిరీస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో రష్మిక కథానాయికగా నటిస్తోంది. అయితే ఈ న్యూస్ పై సందీప్ రెడ్డి వంగా స్పందిస్తారో లేదో చూడాలి.


PAY BACK TO SOCIETY SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989